RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 62 బుధవారం, ఏప్రిల్ 3, 2024 పేజీలు : 4

## సోదరుడిగా కాకపోయిన.. సిఎంగానైనా సమాధానం చెప్పాలి : సునీత

**అమరావతి:** అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కూతురు సునిత నర్రెడ్డి మాట్లాడారు. వైఎస్ వివేకాను చంపిందెవరో దేవుడు, కడప జిల్లా ప్రజలకు తెలుసని,ఎవరినైనా ఒకసారి మోసం చేయవచ్చని.. కానీ పదేపదే మోసం చేయలేరని సునిత నర్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను, వైఎస్ షర్మిల ఎవరి ప్రభావంతోనో మాట్లాడుతున్నట్లు సిఎం వైఎస్ జగన్ ఆరోపణలు చేస్తున్నారని, హైదరాబాద్, కడపలో తాను అడిగిన ప్రశ్నలకి అన్నగా కాకపోయిన సిఎంగా నైనా సమాధానం చెప్పాలని, ప్రజలు అంతా గ్రహిస్తున్నారని వాస్తవాలేంటో వారికి తెలుసన్నారు. అవినాష్ రెడ్డిని ఎందుకు కాపాడుతున్నారో సమాధానం చెపాలన్నారు. సాక్షి చానలల్ కి వస్తా..డిబేట్ చేద్దాం నిజనిజాలు బయటకు వస్తాయని సునితా వ్యాఖ్యానించారు.

## ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌కు...

# బెయిల్



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టు అయిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌కు బెయిల్ మంజూరీ అయ్యింది. ఆర్నెళ్ల తర్వాత ఆయనకు బెయిల్ ఇచ్చారు. ఎక్సైజ్ కేసుతో లింకున్న మనీల్యాండరింగ్ కేసులో ఎంపీ సంజయ్ సింగ్‌ను రిలీజ్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు బెయిల్ మంజూరీ చేస్తున్నట్లు కోర్టు వెల్లడించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్త, ప్రసన్న బీ వరాలేతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. ఎంపీ సంజయ్ సింగ్ కస్టడీ అవసరం లేదని ఈడీ చెప్పడంతో కోర్టు ఆ ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎంపీ సంజయ్ సింగ్ కస్టడీ అవసరమా లేదా అని ఇవాళ లంచ్ బ్రేక్‌కు ముందు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజును కోర్టు అడిగింది. అయితే భోజన విరామం తర్వాత ఆయన కోర్టుకు వివరణ ఇచ్చారు. మద్యం కేసులో సంజయ్ సింగ్ అవసరమే ఉన్నా.. ఆయన కస్టడీ అవసరం లేదని, ఆయనకు బెయిల్ ఇవ్వవచ్చు అని కోర్టుకు ఈడీ చెప్పింది. మనీల్యాండరింగ్ చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం బెయిల్ మంజూరీ చేశారు.

# బిజెపిలో చేరకపోతే అరెస్టంట

న్యూఢిల్లీ: 'బిజెపిలోనైనా చేరండి లేకపోతే నెలలోపల ఈడి అరెస్టుకైనా సిద్ధంగా ఉండండి' అని తనకు చాలా దగ్గరి వ్యక్తి అన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకురాలు, ఢిల్లీ విద్యాశాఖ మంత్రి ఆతిషి మంగళవారం తెలిపారు. తనతో పాటు మరి ముగ్గురు ఆప్ నాయకులు సౌరభ్ భరద్వాజ్, దుర్గేశ్ పాఠక్, రాఘవ్ ఛధ కూడా అరెస్టవుతారని ఆ వ్యక్తి తెలిపినట్లు ఆమె తెలిపింది. తన ఇంట్లోనూ, తన బంధువుల ఇంట్లోనూ ఈడి దాడులు కూడా జరగొచ్చని ఆ వ్యక్తి తెలిపినట్లు వివరించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ను జైలుకు పంపడంతో ఆప్ విచ్ఛినం కాబోదని కూడా ఆతిషి తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను మనీ లాండరింగ్ కేసు, లిక్కర్ కేసులో మార్చి 21న ఈడి అరెస్టు చేసింది. బిజెపి ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించాలనుకుంటోందని, పార్టీని దెబ్బతీసి శాసనసభ్యులను లాక్కోడానికి ఎరవేస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. ఆప్ కు చెందిన కిరారి ఎంఎల్ఏ రితు రాజ్ ఝాకు కాషాయం పార్టీలో చేరేందుకు రూ. 25 కోట్ల ఆఫర్ కూడా ఇచ్చిందని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది.




## 6న తుక్కుగూడలో కాంగ్రెస్

# బహిరంగ సభ

తుక్కుగూడ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అంతేకాక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలంలో భూగర్భ జలాలు పడిపోయాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అన్నింట నీళ్లు డెడ్ స్టోరేజ్కు వెళ్లపోయాయన్నారు. వర్షాకాలంలో వానలు రాక భూగర్భ జలాలు పడిపోయాయన్నారు.



రాజీవ్ గాంధీ ప్రాంగణంలో ఈ నెల 6వ తారీఖున సాయంత్రం 5.00 గంటలకు 'తెలంగాణ జనజాతర' సభ నిర్వహించనున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రియాంక గాంధీ ఇక్కడే ఆవిష్కరించనున్నట్లు రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అది తెలంగాణ గడ్డ మీద విడుదల కాబోతోందని గర్వంగా ప్రకటించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే హాజరుకానున్నారని, జాతీయ మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నారని ప్రకటించారు. అందులో ఐదు గ్యారంటీలు ఉంటాయన్నారు. గతంలో ఆరు గ్రారంటీలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలోనే ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. త్రాగు నీరు, సాగు నీరు, విద్యుత్తు, పరిశ్రమలకు తమ ప్రాధాన్యత అని రేవంత్ రెడ్డి తెలిపారు.

## అంతటా కాంగ్రెస్‌ను...

# తుడిచిపారేయండి

## : ప్రధాని మోడీ

రుద్రపూర్: బిజెపి కనుక మూడో సారి అధికారంలోకి వస్తే 'అగ్గి మీద గుగ్గిలమే' (conflagration) అంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. ఉత్తరాఖండ్ కు చెందిన ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలోని రుద్రపూర్ నుంచి ఆయన లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని మొదలెడుతూ కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు ఏమీ పాలుపోవడంలేదు. అన్ని చోట్ల నుంచి కాంగ్రెస్ ను తుడిచివేయాలని మోడీ అన్నారు. కాంగ్రెస్ షెహజాదా(రాహుల్ గాంధీ) మరో సారి మోడీ ప్రభుత్వం వస్తే దేశంలో అగ్గి రాజుకుంటుందని హెచ్చరించారు. వారు అధికారం కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో అగ్గి వగైరా మాట్లాడుతున్నారని ప్రధాని అన్నారు. వారిని ఇలాగే వదిలేస్తారా? వారిని మీరు శిక్షించరా? వారి పార్టీ దేశాన్ని అస్థిరం వైపుకు, అరాజకం వైపుకు నెట్టాలనుకుంటోందని విమర్శించారు. ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ లో ఆదివారం రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ మ్యాచ్ ఫిక్సింగ్ ద్వారా బిజెపి ఎన్నికల్లో గెలిస్తే మొదట రాజ్యాంగాన్ని మార్చేస్తుంది.

తర్వాత దేశాన్ని నిప్పుల కుంపటి చేస్తుంది అన్నారు. ఇదిలావుండగా అవినీతికి వ్యతిరేకంగా తమ చర్యలు కొనసాగుతాయని ప్రధాని నరేంద్ర మోడీ వాగ్దానం చేశారు. 'అవినీతిపరులు జైలుకు వెళ్లాలని మీరు కోరుకోరా, అవినీతిపరులు నన్ను తిడుతున్నారు, బెదిరిస్తున్నారు. కానీ వారు నన్ను వంచలేరు. ప్రతి అవినీతిపరుడిపై చర్య తీసుకోవడం జరుగుతుంది' అంటూ మోడీ తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జెఎంఎం నాయకుడు హేమంత్ సోరేన్ వేర్వేరు అవినీతి కేసుల్లో అరెస్టయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖలు చేయడం గమనార్హం. బిజెపిని గెలిపించి, తమని మరింత బలోపేతం చేస్తే దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మలుస్తామని ఆయన తెలిపారు. 'మోడీ గ్యారంటీ అంటే గ్యారంటీని నెరవేర్చడమే' అని ఆయన అన్నారు.



## పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం...

# కెసిఆర్ పై రేవంత్ ధ్వజం



హైదరాబాద్: 'అధికారం కోల్పోయాక తెలంగాణలో రైతులున్నారన్న స్పృహ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు రావడం సంతోషకరం. ఆయనకు రైతులు గుర్తొచ్చినందుకు, గుర్తు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అభినందిస్తున్నా'నని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం కోల్పోకపోయి ఉంటే, కిందపడి కాలికి చికిత్స జరిపించుకుని ఉండకపోతే, కూతురు కవిత జైలుకు వెళ్లి ఉండకపోతే కెసిఆర్ మనకు కనిపించి ఉండకపోవచ్చునని రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. సామాన్య మానవుడిగా ఆయనపట్ల తమకు సానుభూతి ఉందన్నారు. ఆయన వ్యవహరించిన తీరు మాత్రం ఆక్షేపణీయమన్నారు. కాంగ్రెస్ తోనే కరవు వచ్చిందన్న కేసీఆర్ మాటలకు రేవంత్ అభ్యంతరం తెలిపారు. 80వేల పుస్తకాలు చదివిన కెసిఆర్ కు వానాకాలం, చలికాలం ఎప్పుడొస్తాయో తెలియదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం డిసెంబర్లో వచ్చిందని, వానాకాలంలో వానలు పడకపోవడం వల్లే ప్రస్తుతం కరవు పరిస్థితి నెలకొందని చెప్పారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం పోవాలని కెసిఆర్ అనుకోవడాన్ని రేవంత్ తప్పుపట్టారు.

## రాందేవ్ బాబాకు...

# కోర్టు అక్షింతలు!



న్యూఢిల్లీ: ప్రముఖ యోగా గురువు రామ్ దేవ్ బాబా, పతంజలి ఆయుర్వేద సంస్థ బాలకృష్ణ మంగళవారం సుప్రీంకోర్టు ఎదుట హాజరయ్యారు. తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసు విచారణను చేపట్టిన సుప్రీంకోర్టు, తమ ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు వారిద్దరిపైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము చేపట్టే చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. క్షమాపణలు తెలియజేస్తూ రామ్ దేవ్ బాబా, బాలకృష్ణ దాఖలు చేసిన అఫిడవిట్ పై వ్యాఖ్యానిస్తూ వారి క్షమాపణలపట్ల తాము సంతృప్తి చెందలేదని కోర్టు పేర్కొంది. దీంతో కోర్టుకు వ్యక్తిగతంగా వచ్చి క్షమాపణలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు రామ్ దేవ్ బాబా, బాలకృష్ణ కోర్టుకు తెలియజేశారు. పతంజలి ఆయుర్వేద సంస్థ ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తోందంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసింది. ఈ కేసు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ పద్ధతి తగదంటూ పతంజలి సంస్థను మందలించింది. ఇకపై అసత్య ప్రకటనలు ఇవ్వరాదని ఆదేశించింది. అయినా ఆ హామీని ఉల్లంఘించారు. దీంతో వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరించాలంటూ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. న్యాయవ్యవస్థ పట్ల తమకు గౌరవం ఉందని పేర్కొంటూ పతంజలి సంస్థ క్షమాపణలు తెలియజేసింది. తాజాగా రామ్ దేవ్ బాబా, బాలకృష్ణ మంగళవారం కోర్టుకు హాజరయ్యారు.

## డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగంపు.. పరీక్ష తేదీలు ఖరారు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీ దరఖాస్తుల గడువును పొడిగించినట్లు రాష్ట్ర విద్యాశాఖ తెలిపింది. దరఖాస్తు గడువు నేటితో ముగియనుండగా.. జూన్ 20 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతోపాటు డీఎస్సీ పరీక్ష తేదీలను కూడా ఖరారు చేసింది. జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. కాగా, 11,062 టీచర్ పోస్టులతో ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో SGTలు 6,508, స్కూల్ అసిస్టెంట్స్ 2,629, LPలు 727, PET లు 182 ఉన్నాయి. దీంతోపాటు స్పెషల్ ఎడ్యుకేషన్ కేటగిరీలో 220 SAలు, 796 SGT పోస్టులున్నాయి.

## పంటలకు బోనస్, 25వేల నష్టపరిహారం ఇవ్వాలి

### - సీఎస్ శాంతి కుమారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి

హైదరాబాద్: అన్ని పంటలను రూ. 500 బోనస్‌తో కొనుగోలు చేయాలని సీఎస్‌కు బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులకు రూ. 25 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పలువురు నాయకులు వినతిపత్రం అందించారు.



## సంపాదకీయం

# 'రంగం' తరహాలో కేజ్రీవాల్ రాజకీయం!

తొమ్మిదేళ్ళ క్రితం ఢిల్లీ మహానగరంలో అన్నా హజారే నేతృత్వంలో సాగిన లోక్‌పాల్ బిల్లు సాధనా ఉద్యమం, తర్వాత జరిగిన నిర్భయ ఉద్యమం సాధారణ ప్రజలు, విద్యార్థులు, విద్యావంతులు, మేధావులను విశేషంగా ఆకర్షించి ఢిల్లీ రాజకీయాలను ప్రత్యామ్నాయ మార్పు దిశగా మళ్ళించాయి. కానీ అన్నా హజారే నేతృత్వంలో సాగిన ఈ అవినీతి వ్యతిరేక మహా ఉద్యమంలో అవకాశవాద శక్తుల చేరిక ప్రత్యామ్నాయ మార్గాన్ని సమూలంగా మార్చివేసిందని చెప్పవచ్చు. కమ్యూనిస్టు భావజాలంతో ప్రభావితమైన అరవింద్ కేజ్రీవాల్ గాంధేయ మార్గంలో కొనసాగుతున్న అన్నా హజారే ఉద్యమాన్ని హైజాక్ చేశారన్న విషయాన్ని ఇప్పటివరకు యావత్ దేశ ప్రజలు ముఖ్యంగా ఢిల్లీ వాసులు ఎవరూ గ్రహించలేకయారు. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని కేజ్రీవాల్ చాకచక్యంగా వాడుకోగలిగారు. మరోవైపు మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి యూపీఏ ప్రభుత్వం అవినీతి, దీర్ఘకాలం ఢిల్లీ ముఖ్యమంత్రిగా సాగిన షీలా దీక్షిత్ పాలన కేజ్రీవాల్ నాయకత్వానికి వరంగా మారింది. ముందస్తు ప్రణాళికలో భాగంగానే మావోయిస్టు భావజాలం కలిగిన అరవింద్ కేజ్రీవాల్ సమయ సందర్భాలను అంచనా వేసి 2012లో ఆమ్ ఆద్మీ పేరిట రాజకీయ పార్టీని ప్రారంభించారు. కేవలం సామాజిక దృక్పథంలో సాగిన అన్నా హజారే నేతృత్వంలోని ఉద్యమాన్ని రాజకీయాలకు వాడుకోగలిగారు కేజ్రీవాల్. 2013లో జరిగిన ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల్లో మొదటిసారి పోటీచేసిన ఆప్ పార్టీ విజయం సాధించి కేవలం 49 రోజులు మాత్రమే అధికారంలో ఉండగలిగింది. అనంతరం 2015, 2020 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి మరో రెండుసార్లు అధికారంలోకి వచ్చారు కేజ్రీవాల్. దశాబ్దం క్రితం 2011లో తమిళంలో 'కో' అన్న పేరుతోనూ, తెలుగులో 'రంగం' అన్న పేరుతోనూ విడుదలై భారీ విజయం సాధించిన సినిమా కథకు, అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ జీవితానికి పోలికలు ఇప్పుడు బైటపడుతున్నాయి. 'రంగం' సినిమాలో మాదిరిగానే కేజ్రీవాల్ రాజకీయ రంగంలో ఎన్నో కుట్రలు కుతంత్రాలు నడిపారు. రంగం సినిమాలో నక్సలైట్ నేత బోస్ వెంకట్ బృందం బ్యాంకు దోపిడీ చేసిన తరహాలోనే ఆర్థిక నేరాలకు పాల్పడిన కొంతమంది కేజ్రీవాల్ పార్టీ నిర్వహణకు, ఎన్నికలకు సహకరించారన్న ఆరోపణలు గతంలో వచ్చిన విషయం విదితమే. సినిమా క్లైమాక్స్‌లో నక్సలైటు నేత పాత్రలో కనిపించిన బోస్ వెంకట్ 'విశ్వవిద్యాలయాల్లో, అధికార వర్గాల్లో, చివరకు మీడియాలో సైతం మా వాళ్ళు ఉన్నారు' అన్నట్టుగానే ఢిల్లీ మహా నగరంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో మేధావులుగా చలామణి అవుతున్న అర్బన్ నక్సలైట్లు, వామపక్ష నాయకత్వం, విశ్వవిద్యాలయాల్లో తిష్ట వేసిన పలు సంస్థలు, సంఘాల నాయకత్వం అంతా కేజ్రీవాల్‌ను గెలిపించిందన్నది వాస్తవం. అంతేకాదు సినిమాలో బాంబు పేలుడును జర్నలిస్టు పాత్రధారి సరస్వతి గుర్తించి హత్యకు గురైన మాదిరిగానే ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు అన్వర్ తారీఖ్, ఆయన అనుచరుల చేతిలో ఢిల్లీ నిఘా విభాగం అధికారి అంకిత శర్మ దారుణ హత్యకు గురయ్యారు. సినిమాలో రేణుక–అశ్వత్థామ (జీవా–కార్తీక నాయర్) పాత్రలు నవతరం రాజకీయ పార్టీ నేత వసంత్‌కు ప్రచార ప్రసార సాధనాలుగా సహకరించిన మాదిరిగానే బీజేపీని ఈ పరిస్థితుల్లో అధికారంలోకి రాకుండా చేయాలన్న ఉద్దేశంతో పని చేసిన అర్బన్ నక్సలైట్లు, వామపక్ష నాయకత్వం, ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రభావం చూపగల ఖలిస్తాన్ లాంటి వేర్పాటువాద జాతి వ్యతిరేక గ్రూపులన్నీ ఆప్ పార్టీని అధికారంలోకి వచ్చేలా చేశాయి. సినిమాలో లాగానే ఆమ్ ఆద్మీ పార్టీ నిజ స్వరూపం త్వరలోనే బయటపడే అవకాశాలు అధికంగానే ఉన్నాయి. ఢిల్లీ అల్లర్ల నేపథ్యంలో ఆప్ నేత తారిక్ అన్వర్ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు పలుమార్లు ఫోన్‌కాల్స్ చేశారన్న విషయం బయటకు రావడమే నిదర్శనంగా చెప్పవచ్చు. ఎన్నికల అనంతరం ఢిల్లీలో జరిగిన అల్లర్లలో సిరియా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, సౌదీ దేశాల్లో వినియోగించిన విధ్వంస సాధనాల వంటివే ఆప్ నేతల నివాస ప్రాంతాల్లో కనిపించడాన్ని బట్టి ఆప్ పార్టీ వ్యవహార శైలి బట్టబయలవుతోంది. పూర్వ ఆప్ పార్టీ నేత కుమార్ విశ్వాస్ కేజ్రీవాల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. పంజాబ్‌కు విస్తరించే క్రమంలో ఖలిస్తాన్‌తో చేతులు కలిపి భవిష్యత్తులో ప్రత్యేక పంజాబ్ దేశానికి ప్రధానమంత్రి కావాలన్న తన మనోగతాన్ని కేజ్రీవాల్ తనకు వివరించాడని బాహాటంగా పత్రికలకు వివరించాడు కుమార్ విశ్వాస్. 2014 నుంచి 2022 వరకు 16 మిలియన్లు అంటే దాదాపు రూ.134 కోట్లు ఆప్ పార్టీకి విరాళాలు ఇచ్చామని, అందుకు ప్రతిగా ఖలిస్తాన్ ఉగ్రవాద నేత దేవేందర్ పాల్ సింగ్ బుల్లర్‌ను జైలు నుంచి విడుదల చేస్తామని కేజ్రీవాల్ తమకు హామీ ఇచ్చాడని ప్రత్యేక ఖలిస్తాన్ ఉగ్రవాదనేత గురు పత్వంత్ పున్నన్ ఆరోపించిన విషయం విదితమే. అరవింద్ కేజ్రీవాల్ రైతుల ఉద్యమం పేరిట షహీన్ భాగ్ అల్లర్ల పేరిట దేశ రాజధాని ఢిల్లీలోను, పంజాబ్, గోవాల్లోను విచ్ఛిన్నకర జాతి వ్యతిరేక కుట్రలు అమలు చేశాడన్నది నేటి పరిస్థితులను చూస్తే అవగతమవుతుంది.

### వందరోజుల పరిపాలనలో కాంగ్రెస్ పాలన తీరు బయటపడడంతో...

# ఈసారి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తప్పక బుద్ధి చెప్తారు

**- తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది కేసీఆర్ లేక కాంగ్రెస్ అన్నది ప్రజలకు స్పష్టంగా అర్థమైంది**

**- అలియాబాద్ చౌరస్తాలో సిఎంఆర్ కన్వెన్షన్ లో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్**









**శామీర్ పేట, (గరుడ వార్త) :** రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది కెసిఆర్ అని కాంగ్రెస్ కాదన్న వాస్తవం ప్రజలకు అర్థమైందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మంగళవారం శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తాలోని సీఎంఆర్ కన్వెన్షన్ లో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జ్ మహేందర్ రెడ్డి, శామీర్ పేట మండల అధ్యక్షుడు సుదర్శన్ అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేటీఆర్ మాట్లాడుతూ మేడ్చల్ అంటేనే మాస్ అని, మల్లారెడ్డి అంటే మరీ మాస్ అని సోషల్ మీడియాలో మల్లన్నకు తిరుగు లేదని అన్నారు. రైతులు బ్యాంకుల్లో లోన్ తీసుకోండి డిసెంబర్?లో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తాం అని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో పిలుపునిచ్చాడని, ఏప్రిల్ నెల వచ్చినా రైతులకు రుణమాఫీ కాకపోవడంతో దురదృష్టకరమన్నారు. బ్యాంకులు రైతన్నలను ఇబ్బంది పెడుతున్నాయని, కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. రుణమాఫీ అయిన రైతులు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, కాలేదు అంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయండి అంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కు బిజెపి పోటీ అని కాంగ్రెస్ ఉత్త డమ్మీ అని విమర్శించారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు పార్లమెంట్ ఎన్నికల్లో జరుగకుండా చూసుకోవాలని బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అలర్ట్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, మన ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉద్యోగాలు ఇచ్చినా చెప్పుకోలేదని గుర్తు చేశారు. భారత దేశ చరిత్రలోనే 73% జీతాలు పెంచినా ఉద్యోగులు మర్చిపోయారన్నారు. రైతులకు మేలు చేసిన నాయకుడు ఎవరు అంటే ఒక్క కేసీఆర్ అన్నారు. కాళేశ్వరంతో ప్రతి ఎకరాకు నీరు అందించిన ఘనత కేసీఆర్‌దే నని గుర్తు చేశారు. మన ప్రభుత్వం లో మనం చేసిన సంక్షేమ ఫలాలు చెప్పుకోలేక పోయామని, అందుకే మనం విఫలం అయ్యాం అని కేటీఆర్ చెప్పారు. పదేళ్లుగా నియోజకవర్గంలో తిరుగులేని అభివృద్ధి చేశారని మల్లారెడ్డికి కితాబ్ ఇచ్చారు. నియోజకవర్గంలోని పది మున్సిపాలిటీలను కార్పొరేషన్లను బీఆర్ఎస్ కు కైవసం చేసిన ఘనత మల్లారెడ్డి దే అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి నుంచి ఈటెల రాజేందర్ ను గెలిచి చూపించమని సవాల్ విసిరారు. శామీర్ పేట నుంచి జేబీఎస్, మేడ్చల్ నుంచి ప్యాట్నీ వరకు స్కై వేర్పాటుకు ఎంతగానో కష్టపడి శ్రమించి ఉత్తర్వులు తెస్తే గెలిచిన 100 రోజుల్లో మేం తెచ్చినామని ప్రగల్ బాలు పలుకుతున్న అబద్దాలకోరు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. రాష్ట్రానికి నరేంద్ర మోడీ ఒక మెడికల్ కాలేజీ, ఒక నవోదయ కాలేజీ ఇవ్వలేదని, ఇప్పటివరకు కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిందేమీ లేదని, గుండు సున్నా అని ఆరోపించారు. లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలలో అభివృద్ధి చేసేవారు లేరని ఎద్దేవా చేశారు. ఈసారి ఈ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు తనను భారీ మెజార్టీతో గెలిపిస్తారని లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత రాష్ట్రంలో కేటీఆర్ అన్నే ముఖ్యమంత్రి అని, ముఖ్యమంత్రిగా ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. వెంటనే సభలో సీఎం, సీఎం అంటూ నాయకులు, కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు. కాంగ్రెస్, బిజెపిలకు క్యాడర్, లీడర్ లేదని, బీఆర్ఎస్ ఏ కసి మీద ఉందన్నారు. తమ నాయకులను, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేసి పార్టీలో చేర్పించుకుంటున్నారని విమర్శించారు. ఆయా పార్టీలో చేరిన వారు సైతం మన బీఆర్ఎస్ కే ఓట్లు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, జడ్పిటిసి అనితాలయ్య, ఎంపీపీ ఎల్లుబాయి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జాంగిర్, టిఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్, వంగ పెంటారెడ్డి, మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, కార్పొరేషన్ల మేయర్లు, కార్పోరేటర్లు, మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండలాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

**శామీర్ పేట, (గరుడ వార్త) :** రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొంపల్లి కి చెందిన జెంథ కృష్ణ గౌడ్– లావణ్య దంపతులు వారి కుటుంబ సభ్యులు సాయి కుమార్ గౌడ్ – జ్యోతి, లక్ష్మణ్ గౌడ్– లాస్య, మధుకర్ గౌడ్, ప్రణన్య, సాన్విక, శ్రీహిత, సహర్ష్ గౌడ్ లు అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చాలని సదుద్దేశంతో చలివేంద్రం

**- అలియాబాద్ ప్రధాన కూడలిలో చలివేంద్రం ప్రారంభించిన కమటం కృష్ణారెడ్డి**

**శామీర్ పేట (గరుడ వార్త) :** మండుటెండల్లో బాటసారులకు దాహార్తిని తీర్చాలనే సదుద్దేశంతో మండల పరిధిలోని అలియాబాద్ గ్రామ ప్రధాన కూడలిలో మంగళవారం అమృత చలివేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి ప్రారంభించారు. అలియాబాద్ గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణ సమీపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వేసవికాలం కొనసాగుతున్నందున ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో దోహదపడుతుందని, అలియాబాద్ గ్రామంలోకి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరచుగా పలు పనులపై రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో వివిధ గ్రామాల్లోకి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇక మొదటగా, కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, కార్యక్రమంనకు హాజరు అయినా గ్రామస్తులకు, ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ ను వారికీ అందించారు. ప్రతి వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లుగా తెలిపారు.



## మూలస్థానం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా: కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం 216 వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. స్థానికుల వివరాలు ప్రకారం రాజమండ్రి వైపు నుండి రావులపాలెం వైపు ఇటుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ను అదే మార్గంలో వెళుతున్న టిప్పర్ లారీ డి కొనడంతో ట్రాక్టర్ పై కూర్చున్న మూలస్థాన అగ్రహారానికి చెందిన ఎం రామకృష్ణకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. అలాగే మొదటిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొని అనంతరం ట్రాక్టర్ ను ఢీకొన్నట్టు, ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి ప్రమాదం నుండి బయటపడినట్లు తెలిపారు. ప్రమాద సంఘటన విషయాన్ని తెలుసుకున్న ఆలమూరు ఎస్సై ఎల్ శ్రీను నాయక్, 8 మంది హైవే సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని హైవేపై ట్రాఫిక్కుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భారీ క్రేన్ తో వాహనాలను ప్రక్కకు తొలగించారు. కాగా తీవ్ర గాయాలైన రామకృష్ణను హైవే అంబులెన్స్ సిబ్బంది సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై ఎస్సై శ్రీను నాయక్ దర్యాప్తు చేస్తున్నారు.

## కేజ్రీవాల్ అభ్యర్థనలకు కోర్టు ఆమోదం.. ఏవేవి అనుమతించిందంటే..?



ఢిల్లీ మద్యం కేసు లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు స్థానిక రౌస్ అవెన్యూ కోర్టు ఈనెల 15 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన్ని తీహార్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో జైల్లో చదువుకోవడానికి పుస్తకాలు, ఇంటి భోజనం, మందులు అనుమతించాలంటూ కేజ్రీ చేసిన అభ్యర్థనలకు కోర్టు ఆమోదం తెలిపింది. కేజ్రీ అభ్యర్థన మేరకు భగవద్గీత, రామాయణం, హౌ ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్ పుస్తకాలను అనుమతించాలని అధికారులను కోర్టు ఆదేశించింది. వీటితోపాటు తన ఆరోగ్యం దృష్ట్యా ఇంట్లో వండిన భోజనం, వాటర్ బాటిల్స్, మందులను అనుమతించింది. జైల్లో ఉన్న సమయంలో సడెన్‌గా బ్లడ్ షుగర్ లెవల్స్ పడిపోతే వాడేందుకు షుగర్ చాక్లెట్స్, ఇంటి నుంచే పరుపులు, దిండ్లు, వైద్యులు సూచించిన విధంగా ఒక టేబుల్, కుర్చీ వంటి వస్తువులను కూడా అనుమతించింది. వీటితోపాటు మతపరమైన లాకెట్ ధరించేందుకు కేజ్రీ పెట్టిన అభ్యర్థనకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జైలు నిబంధనల ప్రకారం వస్తువులన్నింటినీ జైలు అధికారులు తరచూ పరిశీలిస్తుంటారని కోర్టు తెలిపింది. జైల్లో ఉన్న సమయంలో కేజ్రీ తన భార్య సునీతను కూడా కలుసుకోవచ్చని కోర్టు తెలిపింది. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ బీపీ, షుగర్ లెవల్స్‌ను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది.

**జైల్లో కేజ్రీ దినచర్య**

కాగా కేజ్రీవాల్‌ను తీహార్ జైలులోని నంబర్ 2 జైలులో ఉంచారు. ఇక్కడ 24 గంటలపాటు సీసీటీవీ నిఘా ఉంటుంది. 24/7 వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఆయన షుగర్ వ్యాధితో బాధపడుతున్నందున రెగ్యులర్ చెకప్‌లు చేయనున్నారు. ఇక జైల్లో మిగిలిన ఖైదీల మాదిరిగానే కేజ్రీవాల్ దినచర్య ఉదయం 6.30 గంటలకే రోజు ప్రారంభం కానుంది. అల్పాహారంలో భాగంగా ఆయనకు టీ, కొన్ని రొట్టెముక్కలు (బ్రెడ్ స్లైసెస్) ఇవ్వనున్నారు. అనంతరం కోర్టు విచారణ ఉంటే ఆయన్ని తీసుకెళ్తారు. లేదంటే కేజ్రీవాల్ తన న్యాయబృందంతో సమావేశమయ్యేందుకు అనుమతి ఉంది. ఉదయం 10.30 నుంచి 11 గంటల మధ్య భోజనం ఇవ్వనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 వరకూ సీఎం తన జైలు గదిలోనే ఉండాల్సి ఉంటుంది. ఆ సమయంలో లాకప్‌కు తాళం వేస్తారు. ఖైదీలందరినీ లాకప్‌లోనే ఉంచుతారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఒక కప్పు టీ, రెండు బిస్కట్లు ఇస్తారు. సాయంత్రం 4 గంటలకు మళ్లీ తన లాయర్లతో సమావేశం అవ్వొచ్చు. సాయంత్రం 5.30 గంటలకే రాత్రి భోజనం అందిస్తారు. అనంతరం 7 గంటలకల్లా మళ్లీ సెల్‌లోకి పంపిస్తారు. జైల్లో కేజ్రీవాల్‌కు టీవీ చూసే సదుపాయం కూడా ఉంది.

**ఆప్ నేతలంతా తీహార్ జైల్లోనే..**

మరోవైపు మద్యం కుంభకోణం కేసులో జైలుకు వెళ్లిన ఆప్ నేతల్లో కేజ్రీవాల్ నాలుగో వ్యక్తి కావడం గమనార్హం. అంతకుముందు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా. మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థలు పలు కేసుల్లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వాళ్లు కూడా ప్రస్తుతం తీహార్ జైలులోనే ఉన్న విషయం తెలిసిందే.

**ఆయనే సీఎంగా కొనసాగుతారు: ఆప్**

కేజ్రీవాల్‌ను ఎంతకాలం జైల్లో ఉంచినప్పటికీ, ఢిల్లీ సీఎంగా ఆయనే కొనసాగుతారని ఆప్ నేత జాస్మిన్ షా పేర్కొన్నారు. సీఎంగా ఢిల్లీ ప్రజలకు సేవ చేసేందుకు ఆయన రాజ్యాంగబద్ధంగా ప్రమాణస్వీకారం చేశారని, అది ఆయన బాధ్యత అని అన్నారు.


# వికసిత భారత్ విశ్వరూపం....!

ఆర్థికాభివృద్ధిలో దేశం ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నది. ప్రపంచంలో ఐదో అతి పెద్ద ఆర్థికశక్తిగా రూపుదిద్దుకుంది. బ్రిటన్‌ను మించిపోయింది. ఐదేళ్లలో జర్మనీని, జపాన్‌ను కూడా దాటేసి తృతీయ ఆర్థికశక్తిగా ఆవిర్భవిస్తోందని జోస్యాలు వెలువడ్డాయి. ఇండియా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు ఈ ఏడాది 6.5 శాతానికి చేరుకుంటుందని ప్రపంచ ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇది 8 శాతాన్ని తాకుతుందని కేంద్ర ఆర్థికశాఖ సగర్వంగా చాటుకుంటోంది. త్వరలోనే సంపన్నదేశం కావడం ఖాయమని, అయితే వచ్చే పాతికేళ్లపాటు ఏటా 8 శాతం వృద్ధిని సాధిస్తే తప్ప ఆ స్థాయిని చేరుకోలేమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇలా, వృద్ధిరేటు గురించి ఇంత గొప్పలు పోతున్నప్పటికీ మానవాభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నాము. వ్యవసాయరంగం మీద ఆధారపడి బతుకులీడుస్తున్న అసంఖ్యాకమైన మిగులు కార్మికశక్తిని ఇతర లాభసాటి ఉత్పాదకరంగాల్లోకి బదలాయిస్తేనే దేశం నిజంగా అభివృద్ధి చెందినట్లని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే కార్మికుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్నీ నొక్కి చెబుతున్నారు. ఇంజనీరింగ్ వంటి పట్టభద్రుల్లో సైతం ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కొరవడిన చేదు వాస్తవం మన ముందు ఉంది. మన దేశంలో తయారీరంగం ఇంకా పుంజుకోవలసి ఉంది. చైనా ఆ రంగంలో దూసుకెళ్లడం వల్లే విశేష స్థాయిలో ఉద్యోగాలు కల్పించగలిగింది. చైనాతో విసిగిపోయిన బహుళజాతి సంస్థలు తమ పెట్టుబడులను మన దేశానికు తరలిస్తాయన్న అంచనాలు ఫలించలేదు. పాలకవర్గాలే రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మతపరంగా విభజించి నిరంతరం ఘర్షణ వాతావరణాన్ని పోషిస్తుంటే పెట్టుబడులు ఏ విధంగా తరలివస్తాయి? అందుకే మన తయారీరంగం ఇంకా దేశీయమార్కెట్ దయాదక్షిణ్యాల పైనే ఆధారపడి బతుకుతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌ను ఆకట్టుకుని ఎగుమతులను పెంచుకోలేకపోతున్నది. ఉత్పత్తిని బట్టి ప్రోత్సాహం (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్-పిఎల్ఐ) పథకమూ ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. మన జీడీపీలో సర్వీసుల రంగం వాటా 50 శాతం పైనే ఉండగా తయారీరంగం అట్టడుగున 16-17 శాతం దాటడం లేదు. దాన్ని 25 శాతానికి పెంచాలనే లక్ష్యంతో 2014లో ప్రధాని నరేంద్ర మోడీ మేక్ ఇన్ ఇండియాను ఆవిష్కరించినా అది విఫలమయింది. తయారీ రంగంలో పరిశ్రమలు అధికసంఖ్యలో ఏర్పాటయితే తప్ప వ్యవసాయరంగం నుంచి అదనపు కార్మికశక్తిని బదలాయించడం సాధ్యపడదు. సర్వీసుల రంగంలో విశేష ప్రగతికి తోడ్పడుతున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) వంటి రంగాలకు అవసరమైన ఉన్నత విద్యావంతులు సాగురంగంలోని కార్మిక శక్తి నుంచి లభించరు. వారికి ఉపాధి కల్పించగల ప్రత్యామ్నాయరంగం తయారీరంగమే. దేశంలోని మొత్తం కార్మికశక్తిలో 45.76 శాతం మంది ప్రస్తుతం వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్నారని పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వే పిఎల్ఎఫ్ఎస్ గణాంకాలు వెల్లడించాయి. దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న పేదల బతుకులను బాగుపరచనంతవరకు ప్రపంచంలో ఐదో ఆర్థికశక్తిగా ఎదిగామని, మూడో స్థాయికి దూసుకుపోతున్నామని చెప్పుకుని మురిసిపోయే హక్కు, అర్హత మనకు ఉండవు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఆహారోత్పత్తి చేసే దేశాల్లో మన దేశం రెండోస్థానంలో ఉన్నా ప్రపంచ ఆకలిసూచీలోని 125 దేశాల్లో మన ర్యాంకు మాత్రం 111. ప్రపంచంలో పోషకాహారం లభించని జనంలోని పావువంతు మందికి మన దేశం నిలయంగా ఉంది. 19 కోట్ల మంది ఆకలితో అలమటిస్తున్నారు. 2022లో వెలువరించిన ప్రపంచ ఆకలిసూచీ ప్రకారం 121 దేశాల్లో ఇండియా ర్యాంకు 107 కాగా, మనకంటే ఎంతో మెరుగైన స్థితిలో పాకిస్తాన్ (99వ స్థానం), నైజీరియా (103వ స్థానం) ఉండడం గమనించవలసిన విషయం. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం దేశంలో ఐదు ఐదేళ్ల లోపు పిల్లల్లో మూడింట ఒక వంతు మంది వయసుకు తగ్గ పొడవులో లేరు. ప్రతి ఐదుగురిలో ఒకరు ఎత్తుకు తగ్గ బరువు లేరు. గత పదేళ్లలో దేశంలో పాతికకోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారనే ఒక ప్రచారం ఈ మధ్య హఠాత్తుగా ఊపు అందుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో 2022-23 నాటికి 24.8 కోట్ల మంది పేదలు బహుముఖీన పేదరికం నుంచి విముక్తి పొందారని నీతి అయోగ్ తన కొత్త నివేదికలో వెల్లడించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ప్రధాని నరేంద్ర మోడీ వంటి వారు దీనిని పదే పదే చెప్పుకుంటున్నారు. అయితే చాలామంది ఆర్థికవేత్తలు దీనిని సహేతుకమైన ప్రశ్నలతో, ప్రతివాదనలతో ఖండించారు. 2014 నుంచి 2022 వరకు 8 సంవత్సరాల పాటు వినియోగఖర్చుకు సంబంధించిన సర్వేలు జరుపకుండా బహుముఖీన దారిద్ర్య సూచిని రూపొందించడం ఒక రాజకీయ కుట్ర అని బాత్ యూనివర్సిటీ విజిటింగ్ ప్రొఫెసర్ సంతోష్ మెహ్రోత్ర ఎండగట్టారు. నీతి అయోగ్ చెబుతున్నట్టు ప్రజల బతుకుల్లో ఏమైనా మెరుగుదల వచ్చిందీ అంటే, మోడీ పాలన కంటే ముందున్న ప్రభుత్వాలు ఆరోగ్యం, విద్య, సంక్షేమరంగాల్లో వేసిన పునాది, చేసిన కృషి వల్ల సాధ్యమైనదిమాత్రమేనని మెహ్రోత్ర వాఖ్యానించారు. పూర్వపు యూపీఏ ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని, ఆహార భద్రతాచట్టాన్ని తెచ్చి విద్య, ఆరోగ్య, ఆహారరంగాల్లో బాగా నిధులు వినియోగించిన విషయాన్ని మెహ్రోత్ర గుర్తు చేశారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిన దాఖలాలు లేకుండా బహుముఖీన పేదరికం నుంచి బయటపడినట్టు చెప్పలేమని నిపుణులెందరో అభిప్రాయపడుతున్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం 2014 నుంచి అమలు చేసిన అనేక పథకాలు ప్రజలను పేదరికం ఊబిలోనుంచి బయటకు లాగాయని బీజేపీ పెద్దలు చెప్పుకుంటున్నారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితంగా ఆహారధాన్యాల సరఫరా, పీఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్ళు, జన్‌ధన్ యోజన ద్వారా నగదు బదిలీ, ఇంకా ఉజ్వల యోజన ద్వారా చౌక వంటగ్యాస్ వంటి అనేక పథకాలు పేదల బతుకులను మార్చివేశాయని అమిత్ షా వంటి పెద్దలు చాటింపు వేస్తున్నారు. ఈ పథకాలు చేస్తున్న మేలు సముద్రంలో నీటి బొట్టు కంటే బహు తక్కువ అనడం అసంబద్ధం కాబోదు. అలాగే ఇవి మోడీ ప్రభుత్వమే కొత్తగా ప్రవేశపెట్టినవి కావు. దక్షిణాదిలో రూపాయికే కిలోబియ్యం, ఉచితబియ్యం, అమ్మ కాంటీన్లు, అన్న కాంటీన్లు, ఉచితఇళ్ళు వంటి పథకాలు ఎన్నో చిరకాలంగా అమలవుతున్నాయి. ఎన్ని చేసినా అవి కలిగించే ప్రయోజనాన్ని అదుపులేని ద్రవ్యోల్బణం, అధిక ధరలు హరించివేస్తున్నాయి. పేదల బతుకులను ఉన్నచోటి నుంచి అరసెంటిమీటరైనా ముందుకు జరపలేకపోతున్నాయి. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు ఏ చిన్న పథకమూ అమలు చేయనక్కరలేదు. ధరలను కొంతకాలమైనా సహేతుకస్థాయిలో నిలిపి ఉంచితే చాలు. పేదరికం తప్పనిసరిగా తగ్గి తీరుతుంది. అది చేయకుండా ఇంకేమి చేసినా వృథాయే. గోరు చుట్టు మీద రోకటి పోటులా దేశంలో ఆర్థికవ్యత్యాసాలు గత పదేళ్లలో ఎంతగా పెరిగిపోయాయో గణాంక వివరాలు కళ్ళకు కడుతున్నాయి. ఈ వ్యత్యాసాలు బ్రెజిల్, దక్షిణాఫ్రికా, అమెరికాలో కంటే భారత్‌లో ఎక్కువగా, మరీ ఘోరంగా ఉన్నాయని రుజువైంది. మన దేశంలో అత్యంత ఐశ్వర్యవంతులయిన ఒక్కశాతం మంది గుప్పెట్లోనే 40.1 శాతం సంపద కేంద్రీకృతమైనట్టు నివేదిక చాటింది. నలుగురు ఆర్థికవేత్తలు 2022-23లో పారిస్ నుంచి నిగ్గుతేల్చిన ఈ స్థాయి వ్యత్యాసాలను ఇండియాలో 1961 నుంచి ఎన్నడూ చూడలేదని ఆ నివేదిక స్పష్టం చేసింది. సంపాదనలోనే కాదు, ప్రజల అదాయాల్లోనూ ఈ తేడా కొట్టొచ్చినట్టుగా ఉందని పేర్కొంది. భారత్‌లో బిలియనీర్ రాజ్ ఏలుబడి సాగుతోందని ఆ ఆర్థికవేత్తలు వ్యాఖ్యానించారు. కుల, మత శ్రేణుల వారీగా అసమానతలు పేరుకుపోయాయని అభిప్రాయపడ్డారు. భారతీయ సమాజం కర్మ సిద్ధాంతం ఇరుసు మీద తిరుగుతున్నదని వ్యాఖ్యానించారు. మరోవైపు గత పదేళ్ల ఎన్‌డీఏ పాలనలో పెన్షన్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రత కలిగిన స్థిరమైన ఉద్యోగాల కల్పన లేనేలేదని శాస్త్రీయ సర్వేలు స్పష్టం చేశాయి. దేశంలోని 34 శాతం కుటుంబాలు రోజుకు రూ.375 (జాతీయ క్షేత్రస్థాయి కనీస వేతనం) కంటే తక్కువ సంపాదిస్తున్న చేదు వాస్తవాన్ని ఎత్తి చూపాయి. దేశంలోని నిరుద్యోగ యువతలో సెకండరీ లేక ఉన్నత విద్య చదువుకున్నవారు 2000లో 35 శాతం కాగా 2022 నాటికి 65.7 శాతానికి పెరిగిందని అంతర్జాతీయ కార్మికసంస్థ నివేదిక తేల్చి చెప్పింది. మానవాభివృద్ధి సంస్థ కూడా ఇదే మాట నొక్కి చెప్పింది. అంతమందికి ప్రభుత్వం నేరుగా ఉద్యోగాలు కల్పించడం కష్టం అనే మాట వాస్తవమే. ప్రైవేటురంగంలో పెట్టుబడులను విశేషంగా ఆకర్షించి భారీసంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కలిగించే దిశగా కృషి చేయాలి.

## జాడలేని 'భారత్' బ్రాండ్

**పెద్దపల్లి :** బహిరంగ మార్కెట్‌లో బియ్యం, పప్పుల ధరలు మండిపడుతుండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు ఊరట కల్పించేందుకు భారత్ బ్రాండ్ పేరిట తక్కువ ధరకే బియ్యం, పప్పులు అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే జిల్లాలో విక్రయ కేంద్రాలు ఎక్కడా కానరాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. నాలుగు మాసాల నుంచి బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం, కంది పప్పు, శనగపప్పు, పెసర పప్పు, అల్లం, ఎల్లిగడ్డ ధరలు మండుతున్నాయి. వీటి నుంచి ఉపశమనం కల్పించేందుకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తక్కువ ధరలకే బియ్యం, పప్పులను అందజేయాలని నిర్ణయించింది. వాటిని 'భారత్ బ్రాండ్' పేరిట ప్యాకింగ్ చేసి విక్రయిస్తామని ప్రకటించింది. కిలో శనగ పప్పు 60 రూపాయలకు, కిలో పెసర పప్పు 107 రూపాయలకు, కిలో కంది పప్పు 60 రూపాయలకు, కిలో సన్నబియ్యం 29 రూపాయలకు విక్రయిస్తామని ప్రకటించింది. వీటిని విక్రయించే బాధ్యతను నాఫెడ్, కేంద్రీయ భండార్, ఎన్‌సీసీఎఫ్‌లకు అప్పగించింది. వాటి ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేసి విక్రయిం చాల్సి ఉండగా, జిల్లాలో ఎక్కడా కేంద్రాలు కానరావడం లేదు. భారత్ బ్రాండ్ పప్పులను కిలో ప్యాక్ గల పప్పు 60 రూపాయలు, 30 కిలోల ప్యాక్ గల పప్పును కిలోకు 5 చొప్పున 1650 రూపాయలకు విక్రయించాలని నిర్ణయించారు. కానీ జిల్లాలో భారత్ బ్రాండ్ విక్రయాలు ఎక్కడా కానరావడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఫిబ్రవరి 7వ తేదీ నుంచి సన్న బియ్యాన్ని 5 కిలోలు, 10 కిలోల ప్యాక్‌లో కిలో 29 రూపాయల చొప్పున విక్రయిస్తామని ప్రకటించింది. కానీ ఎక్కడా కూడా విక్రయాలు జరగడం లేదు. ఈ ఏడాది వర్షాకాలంలో పండించిన సన్న రకం ధాన్యానికి డిమాండ్ ఏర్పడడంతో బియ్యం ధరలు కూడా పెరిగాయి, బీపీటీ, ఆర్‌ఎన్‌ఆర్ రకం సన్న రకం బియ్యాన్ని క్వింటాలుకు 4 వేల నుంచి 4,500 రూపాయల వరకు విక్రయించారు. హెచ్‌ఎంటీ బియ్యం 4,600 ధర పలుకుతున్నది. జైశ్రీరాం బియ్యం కూడా కొత్తవి 5వేల నుంచి 5,500 రూపాయల వరకు విక్రయించారు. ప్రస్తుతం పాత బీపీటీ బియ్యం ధర 6 వేల రూపాయలు పలుకు తుండగా, జైశ్రీరాం బియ్యం ధర 7,200 రూపాయల వరకు ఉంది. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యంను 20 నుంచి 30 శాతం వినియోగదారులే తింటుండగా, మిగతావారు సన్నరకం బియ్యంనే తింటున్నారు.

## రైతుబంధు సర్వే ఎన్నడో...?




**మహబూబాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయింది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు పథకంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. బడా రైతులకు, సాగులో లేని వ్యవసాయ భూములకు, గ్రానైట్ క్వారీల యజమానులకు చెక్‌పెడుతూ... తీసుకున్న ఆ నిర్ణయం పట్ల రైతుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. అయితే ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఆ సర్వేపై విధివిధానాలు విడుదల చేయలేదు. 'రైతుబంధుపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలో ఐదెకరాల వరకు ఉన్న 62 లక్షల మంది రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు పడ్డాయి. భవి ష్యత్‌లో రైతు భరోసాపై హామీ ఇస్తు న్నాం. గత ప్రభుత్వంలో చెట్లు.. పుట్టలు, రాళ్లు, రప్పలు, లే-అవుట్ ఉన్న బంగ్లాలకు, నేషనల్ హైవే రహదారులకు, నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌లకు రైతుబంధు ఇచ్చారు. వాటన్నిం టికి ఫుల్‌స్టాప్ పెడతాం.

రాబోయే కాలంలో రైతుబంధుపై సర్వే జరిపి.. స్క్రూటినీ చేసి ఇలాంటి వాటన్నిటినీ తొలగిస్తాం. కొత్తగా పట్టాలు పొందిన వారు, రైతుబంధు రాని రైతులు కొత్తగా దరఖాస్తు పెట్టుకోవచ్చు. అర్హులైన రైతులను గుర్తించి రైతు భరోసాను వర్తింప చేస్తాం' కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయింది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు పథకంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. బడా రైతులకు, సాగులో లేని వ్యవసాయ భూములకు, గ్రానైట్ క్వారీల యజమానులకు చెక్‌పెడుతూ... తీసుకున్న ఆ నిర్ణయం పట్ల రైతుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. అయితే ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఆ సర్వేపై విధివిధానాలు విడుదల చేయలేదు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా సర్వే జరిపి అమలు చేయడానికి చాలా సమయం పట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. జిల్లాలో ఈ నెల 26 వరకు 1,80,298 మంది రైతులకు రూ.141.16 కోట్లు వారి ఖాతాల్లో జమ అయ్యాయి. ఇంకా 34,387 మంది రైతులకు రూ.91.90 కోట్లు పడాల్సి ఉంది. జిల్లాలోని మండలాల్లో నాలుగు ఎకరాల వరకే రైతుబంధు నిధులు పడ్డాయి. 2018లో రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. ఎకరాకు రూ.5వేల చొప్పున రెండు విడతలుగా రైతుబంధు నిధులను విడుదల చేస్తారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పోయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతో రైతుబంధు నిధుల కోసం ప్రభుత్వం పాట్లు పడుతోంది. దీంతో దశల వారీగా రైతుబంధు నిధులను విడుదల చేస్తోంది. ఐదెకరాల వరకు రైతుబంధు నిధులు విడుదల చేస్తామని చెబుతున్నప్పటికి మహబూబాబాద్ జిల్లాలో మాత్రం నాలుగు ఎకరాల వరకే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో రైతుబంధు పథకానికి 2,14,685 మంది రైతులు అర్హులుగా తేల్చారు.

# ఎంపీ బరిలోకి 15 మంది సీఎంలు




**న్యూఢిల్లీ, మార్చి :** మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ.. ఈసారి ఎలాగైనా అధికారాన్ని కాంగ్రెస్ కూటమి.. మొత్తానికి ఈ దఫా పార్లమెంట్ ఎన్నికలు రచ్చరచ్చలాగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదల నిమిషంలో ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థుల జాబితాను విడుదల చేశాయి. ఎన్నికల ప్రచారాన్ని కూడా ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ కూటముల నుంచి దాదావు 15 మంది మాజీ ముఖ్యమంత్రులు పోటీ చేయబోతున్నారు. ఇందులో 12 మంది ఎన్డీఏ కూటమి నుంచి పోటీలో ఉన్నారు. మరో ముగ్గురు ఇండియా కూటమి నుంచి బరిలో నిలిచారు. ఈ ముఖ్యమంత్రుల జాబితాలో శివరాజ్ సింగ్ చౌహన్, సర్బానంద సోనోవాల్, జగదాంబికా పాల్ వంటి వారు ఉన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయబోయే మాజీ ముఖ్యమంత్రుల జాబితాలో.. అత్యంత సీనియర్ గా నేతగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ఉన్నారు. ఈయన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి 6,122 రోజులపాటు ముఖ్యమంత్రిగా పని చేశారు. ఈయన ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్నారు. త్రిపుర ముఖ్యమంత్రిగా బిప్లవ్ దేవ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిగా త్రివేంద్ర సింగ్, హర్యానా ముఖ్యమంత్రిగా పనిచేసిన మనోహర్ లాల్ వంటి వారు స్థానికంగా ఉన్న వ్యతిరేకత, స్వపక్షంలో ఉన్న అసమ్మతి కారణంగా పదవులు వదులుకున్నారు. సొంత రాష్ట్ర రాజకీయాల నుంచి బయటికి వచ్చారు. వీరు కూడా ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా అర్జున్ ముండా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజ్ నాథ్ సింగ్ సభలో మెజారిటీ నిరూపించుకోలేకపోయారు. ఫలితంగా ఆ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది. వీరు కూడా పార్లమెంటు ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగదీష్ షెట్టర్, బసవరాజ్ బొమ్మై వంటి వారు తమ హయాంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీని విజయ పథంలో నడిపించలేకపోయారు. దీంతో వారు తమ పదవులను వదులుకున్నారు. వీరు కూడా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ పడనున్నారు.ఇక కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రులుగా పని చేసిన దిగ్విజయ్ సింగ్, భూపేష్ సింగ్ బాఘెల్ ది కూడా అదే దుస్థితి. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన నబంతుకి కూడా మెజారిటీ దక్కించుకోలేకపోయారు. ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడ కూడా రాష్ట్రపతి పాలన వచ్చింది. రెండవసారి 2016 జూలై 13 నుంచి 16 వరకు ముఖ్యమంత్రిగా పని చేసిన పెమా ఖండు నేతృత్వంలోని 43 మంది ఎమ్మెల్యేలు వ్యతిరేక స్వరం వినిపించారు. భారతీయ జనతా పార్టీకి అనుబంధంగా ఉన్న పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ ప్రదేశ్ గా మారారు. దీంతో ఆయన పదవి కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ఆ రాష్ట్రంలో పెమా ఖండు నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయింది. సర్బానంద సోనో వాల్, బిప్లవ్ కుమార్, దిగ్విజయ్ సింగ్ ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. ఆయినప్పటికీ వారి పార్టీలు పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిపాయి. రాజ్ నాథ్ సింగ్, జగదాంబికా పాల్, అర్జున్ ముండా ప్రస్తుతం పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పటికీ మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇక మిగిలిన వారు ఎన్నికల్లో కొత్తగా వారి ప్రత్యర్థులతో తలపడుతున్నారు. మాజీ ప్రధాని దేవి గౌడ కుమారుడైన కుమారస్వామి ఒకసారి బీజేపీ, మరోసారి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కర్ణాటక ముఖ్యమంత్రిగా పని చేశారు. ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 2007లో బీజేపీ అధికారం ఇవ్వాల్సిన సమయంలో ఆయన తిరస్కరించి రాజీనామా చేశారు. దీంతో ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది. 2018 లో ఆయన నేతృత్వంలోని జేడీఎస్ మూడో పార్టీగా అవతరించిన సమయంలో బీజేపీని అధికారానికి దూరంగా ఉంచాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి ఆయన సపోర్ట్ చేశారు. దీంతో ఆయన రెండోసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. 2019 జూలై నెలలో 13 మంది కాంగ్రెస్, ముగ్గురు జేడీఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంతో కుమారస్వామి మెజారిటీ కోల్పోయారు. ఫలితంగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆయన పదవి నుంచి దిగిపోయిన వెంటనే యడ్యూరప్ప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కుమారస్వామి పార్టీ గ్రాఫ్ దారుణంగా పడిపోయింది. రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆయన ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో చేరారు. పొత్తులో భాగంగా కుమారస్వామి పార్టీకి మూడు స్థానాలు దక్కాయి. అందులో మాండ్య పార్లమెంటు స్థానం నుంచి కుమారస్వామి పోటీ చేస్తున్నారు. గతంలో ఈ స్థానం సిట్టింగ్ ఎంపీగా బిజెపి నేత, సినీనటి సుమలత ఉన్నారు. కుమారస్వామి వల్ల ఆమె ఈసారి అక్కడ నుంచి పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారు.

# పోలీస్ శాఖలో ఏం జరుగుతోంది...!



**హైదరాబాద్ :** తెలంగాణ పోలీస్ శాఖకు గ్రహణం పట్టింది. రక్షించాల్సిన పోలీసులే రాంగ్ రూట్లోకి వెళుతున్నారు. రకరకాల కారణాలతో వివిధ హోదాల్లో ఉన్న పోలీసులు వివాదాల్లో చిక్కుకుంటున్నారు. యువతిపై అత్యాచారం, ప్రజాప్రతినిధి కుమారుడిని తప్పిన కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసు, విధినిర్వహణలో అలసత్వం ఇలా తెలంగాణ పోలీస్ శాఖకు చెరగని మచ్చ తెచ్చిపెట్టాయి. మామూలు పోలీస్ నుంచి ఉన్నతాధికారుల వరకు సస్పెండ్, అరెస్టులు, ఏకంగా జైలు పాలవుతున్నారు. అసలు తెలంగాణ పోలీసు శాఖలో ఏం జరుగుతోందన్న చర్చ మొదలైంది..!క్రమ శిక్షణకు మారుపేరుగా చెప్పుకునే పోలీస్ శాఖలో కొందరి తీరు కంచే చేను మేసిన చందంగా మారుతోంది. ఉన్నతాధికారుల హెచ్చరికలు, సస్పెన్షన్ చర్యలను కొందరు పోలీసులు పెడచెవిన పెడుతున్నారు. ఇంకొందరు బినామీ పేర్లతో కోట్లు గడిస్తూ దర్జాగా కాలం వెళ్ళదీస్తున్నారు. దొరికితే దొంగ.. లేదంట దొర అన్నట్లుగా మారింది. ఈ క్రమలో పలు వివాదాల్లో చిక్కుకున్న పోలీసులు సస్పెన్షన్ వేటుకు గురవుతున్నారు. దీంతో ఆ శాఖలో పెద్ద ఎత్తున ఖాళీలు విపరీతంగా ఏర్పడుతున్నాయి.మహిళపై అత్యాచారం చేసిన కేసులో అప్పటి టాస్క్‌ఫోర్స్‌లో పని చేసిన మారేడుపల్లి ఇన్స్‌పెక్టర్ నర్సింగ్ రావు సస్పెన్షన్ వేటుకు గురై అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే! ఇక మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు కేసులో లక్షల రూపాయల లంచం తీసుకుంటూ పంజాగుట్ట ఇన్స్‌పెక్టర్ దుర్గారావు ఉద్యోగం పోగొట్టుకున్నారు. డ్యూటీలో నిర్లక్ష్యం సివిల్ మ్యాటర్‌లో తలదూర్చి సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో పని చేసిన సీఐలు, ఎస్ఐలు అధికారుల ఆగ్రహానికి గురై ఇంటి బాటపట్టారు.

# వంట గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ ఇవ్వాలి



**పరవాడ :** ఈ రోజుల్లో దాదాపు ప్రతి ఇంట్లో ఒక గ్యాస్ సిలిండర్ ఉంటుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి.. ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని కింద గతంలో గ్యాస్ సిలిండర్‌పై రూ. 200 సబ్సిడీ ఇచ్చేవారు. తర్వాత ఇది రూ. 300కు పెరిగింది. అంటే రెగ్యులర్ సిలిండర్ల కంటే రూ. 300 తక్కువతో గ్యాస్ సిలిండర్ పొందొచ్చు. అయితే ఇటీవలి కాలంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ ఆఫర్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇలా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందాలంటే.. కచ్చితంగా బయోమెట్రిక్ అప్డేట్ చేసి ఉండాలి. అంటే గ్యాస్ కనెక్షన్ తీసుకున్న ఆఫీసుల వద్ద వినియోగదారులు కేవైసీ అప్డేట్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆయిల్ కంపెనీలు కొంత సమయంఇచ్చి ఈ ప్రాసెస్ పూర్తి చేయాలని పేర్కొన్నాయి.వంటగ్యాస్‌పై సబ్సిడీ కొనసాగించాలనుకునేవారు బయోమెట్రిక్ చేసుకోవాలి. గత నాలుగు రోజులు నుంచి మండల కేంద్రము అయ్యిన పరవాడలో ఉన్న పరవాడ అవన గ్యాన్ ఏజెన్సీ వినియోగదరులు బయోమెట్రిక్ అప్డేట్కి జిల్లా లోని అపన గ్యాస్ ఏజెన్సీ వినియోగదరులు అందరూ ఒకే సారి వస్తూ ఉండడంతో ఏజెన్సీ ఆఫీస్ దగ్గర గంధరగోళ పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో డిసెంబర్ 31 లాస్ట్ డేట్ అనే మాట వినిపించింది. దీంతో అప్పుడే గ్యాస్ ఏజెన్సీల దగ్గర జనం క్యూ కట్టారు. తర్వాత ఇంకా గడువు ఉందని తెలిసిందే.పలు రిపోర్ట్స్ ప్రకారం.. సగటున 50-70 శాతం వరకు కస్టమర్లు బయోమెట్రిక్ అప్డేట్ చేస్కున్నారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి చమురు కంపెనీలు కస్టమర్స్ తొందరగా బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలని స్పష్టం చేశాయి. దీనిని ఏజెన్సీల దగ్గరికి వెళ్లి ఆఫ్‌లైన్‌లో లేదా మొబైల్‌లో ఆన్‌లైన్‌లోనే చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే దీని కోసం భారత్ గ్యాస్, హెచ్పీ గ్యాస్ వంటివి కొత్త యాప్స్ కూడా తీసుకొచ్చాయి.గత సారి మాదిరిగానే ఈసారి కూడా బయోమెట్రిక్ అప్‌డేట్‌కు గడువు విధించిన తర్వాత ఈ లోపు బయోమెట్రిక్‌ను అప్‌డేట్ చేయకపోతే గ్యాస్ కనెక్షన్‌ను డిస్‌కనెక్ట్ చేస్తారా అనే ప్రశ్న వినియోగదారుల మదిలో మెదులుతోంది. బయోమెట్రిక్ అప్‌డేట్ చేయకపోతే గ్యాస్ సబ్సిడీ ఆగిపోతుందా? ఈ విషయంపై ఇంకా స్పష్టమైన సమాధానం లేనప్పటికీ,బయోమెట్రిక్‌లను అప్‌డేట్ చేయకపోతే ఎల్‌పిజి గ్యాస్ సబ్సిడీని నిలిపివేయాలని లేదా డిస్‌కనెక్షన్ నిలిపివేయాలని కేంద్రం ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని చమురు కంపెనీల వర్గాలు తెలిపాయి. గత నాలుగు రోజులు నుంచి మండల కేంద్రము అయ్యిన పరవాడలో ఉన్న పరవాడ అవన గ్యాన్ ఏజెన్సీ వినియోగదరులు బయోమెట్రిక్ అప్డేట్కి జిల్లా లోని అపన గ్యాస్ ఏజెన్సీ వినియోగదరులు అందరూ ఒకే సారి వస్తూ ఉండడంతో ఏజెన్సీ ఆఫీస్ దగ్గర గంధరగోళ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ క్రమంలోనే ఇలా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందాలంటే.. కచ్చితంగా బయోమెట్రిక్ అప్డేట్ చేసి ఉండాలి. అంటే గ్యాస్ కనెక్షన్ తీసుకున్న ఆఫీసుల వద్ద వినియోగదారులు కేవైసీ అప్డేట్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆయిల్ కంపెనీలు కొంత సమయంఇచ్చి ఈ ప్రాసెస్ పూర్తి చేయాలని పేర్కొన్నాయి.వంటగ్యాస్‌పై సబ్సిడీ కొనసాగించాలనుకునేవారు బయోమెట్రిక్ చేసుకోవాలి.

# రేవంత్ ను కలిసిన సుహాసినీ



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దివంగత నందమూరి హరికృష్ణ కూతురు, టీడీపీ నాయకురాలు నందమూరి సుహాసిని కలిశారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో ఆమె రేవంత్ ను కలిశారు. లోక్ సభ ఎన్నికల సమయంలో రేవంత్ ను సుహాసిని కలవడం ఆసక్తికరంగా మారింది. 2018 ఎన్నికల్లో మహాకూటమిలో భాగంగా టీడీపీ తరపున కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి సుహాసిని పోటీ చేశారు. సుహాసిని ప్రస్తుతం తెలంగాణ టీడీపీ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు సాగుతోంది. వివిధ పార్టీల నేతల్ని.. కాంగ్రెస్ నేతలు ఆకర్షిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బారీ విజయమే లక్ష్యంగా నేతల్ని ఆకర్షిస్తున్నారు. ఈ క్రమంలో నందమూరి సుహాసినితోనూ చర్చలు జరిపినట్లుగా భావిస్తున్నారు. మర్యాదపూర్వక భేటీ అయితే.. దీపాదాస్ మున్షితో పాటు మల్కాజిగిరి సీటుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా ఈ సమావేశానిగి హాజరవ్వాల్సిన అవసరం ఉండదని భావిస్తున్నారు. ఖచ్చితంగా రాజకీయ ఎజెండాతోనే సమావేశం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏలో చేరింది.కానీ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేయలేదు. దీంతో టీడీపీ నేతలంతా నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలో నందమూరి సుహానికి కాంగ్రెస్ పార్టీ లో చేరి రాజకీయంగా అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుం టున్నారన్న చర్చ జరుగుతోంది.

# కొనసాగుతున్న నేతల ఎత్తిపోతల పథకం....!



**హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గరి నుంచి గులాబీ పార్టీ పరిస్థితి రోజు రోజుకు దిగజారుతోంది. తెలంగాణలో నీటి ఎత్తిపోతల పథకాలు ఎండిపోతున్నా.. నేతల ఎత్తిపోతల ప్రాజెక్టు మాత్రం కళకళలాడుతోంది. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరారు. చేరడమే కాదు దానంకు సికింద్రాబాద్ ఎంపీ టికెట్ కూడా కేటాయించింది. కష్టమొచ్చినా నష్టమొచ్చినా కేసీఆర్ వెంటే నడుస్తాం.. పార్టీ మారే ప్రసక్తే లేదు.. అసలు ఆ అవసరమే లేదు.. అంటూ పార్టీ మార్పు వార్తలపై స్పందిస్తూ పెద్ద పెద్ద సవాళ్లు చేస్తున్న నేతలే.. తెల్లారితే కాంగ్రెస్ కండువానో, కాషాయ కండువానో కప్పుకుని కనిపిస్తూ.. షాక్‌లమీద షాక్‌లు ఇస్తున్నారు. పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేతతో మొదలైన వలసల ప్రవాహం.. మెల్లమెల్లగా ఊపందుకుని.. ఇప్పుడు జోరుగా నడుస్తోంది. తాజాగా బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న కే.కేశవరావు కూడా బీఆర్ఎస్‌కు బైబై చెప్పారు. ఆయన కూతురు హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి కూడా హస్తం గూటికి చేరనున్నారు. అంతేనా కడియం శ్రీహరి కుటుంబం కూడా కారుదిగింది. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ టికెట్ కడియం కూతురు కావ్యకు ఇచ్చినా ఆమె పార్టీకి రాజీనామా చేశారు. కూతురుతోపాటు తండ్రి కూడా గులాబీకి గుడ్‌బై చెప్పేశారు. ఇలా ఫ్యామిలీ ఫ్యామిలీలు ఇప్పుడు కాంగ్రెస్ జట్టులోకి చేరడంతో కాంగ్రెస్ మరింత బలంగా తయారవుతోంది. లోక్‌సభ ఎన్నికల వేళ..ఇది కచ్చితంగా బీఆర్ఎస్‌ను దెబ్బదీసే తంత్రమే. సామాజిక వర్గాల పరంగానూ చాలా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పక్కపార్టీ నేతలను తనలో కలుపుకుంటోంది. ఇప్పటికే చాలా మంది మాజీలు కూడా కాంగ్రెస్ కండువా కప్పేసుకుంటున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే.. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు నిజమవుతున్నట్టే కనిపిస్తున్నాయి.

# సగం రుగ్మతలకు కారణం కలుషిత జలాలే




ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న ఆరోగ్య సమస్యల్లో దాదాపు సగం రుగ్మతలకు కారణం కలుషిత జలాలే. పల్లె, పట్టణమన్న తేడా లేకుండా అన్నిచోట్లా తాగునీటి కష్టాల్ని నిత్యం చూస్తునే ఉన్నాం.నాగరిక సమాజంలోనూ లైంగిక వేధింపుల్లాంటి అనాగరిక సమస్యలు మహిళలకు ఎదురవుతూనే ఉన్నాయి.ఆ వార్తల్నీ రోజూ వింటున్నాం. అమెరికాకు చెందిన 'ఎక్స్‌ప్రైజ్' సంస్థ ఈ సమస్యలకు పరిష్కారం చూపమంటోంది. చూపిన వారికి కోట్ల రూపాయల బహుమతులంటోంది! మనిషి పురోగతికీ, మెరుగైన జీవనానికీ సాయపడే పరికరాలను ఆవిష్కరించమంటూ రెండు దశాబ్దాలుగా నగదు బహుమతులు అందిస్తోంది 'ఎక్స్‌ప్రైజ్' సంస్థ. అమెరికా కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ, ఏటా కొన్ని సవాళ్లను ప్రకటించి వాటికి పరిష్కారం చూపమంటోంది. అమెరికా వెలుపల మొదటిసారిగా, భారత్‌లో ఈసారి రెండు సమస్యలకు పరిష్కారం కనుక్కోమని పిలుపునిచ్చిందీ సంస్థ. వీటిలో మొదటిది మహిళా భద్రత అవార్డు. మహిళలకు భద్రతాపరమైన సమస్యలు ఎదురైనపుడు ఆ విషయాన్ని 90 సెకెన్లలోపు ఎవరో ఒకరికి చేరవేసే పరికరాన్ని అభివృద్ధిచేయాలి. ఆ పరికరం వినియోగానికయ్యే ఖర్చు ఏడాదికి రూ.2800లోపే ఉండేలా డిజైన్ చేయాలి. అత్యుత్తమ పరిష్కారం చూపిన వ్యక్తి/బృందానికి రూ.7కోట్లు అందిస్తారు. దిల్లీలో 92శాతం మహిళలు జీవితకాలంలో ఒక్కసారైనా బహిరంగ ప్రదేశాల్లో లైంగిక వేధింపుల్ని ఎదుర్కొన్నట్టు నాలుగేళ్ల కిందట ఐక్యరాజ్య సమితి నిర్వహించిన ఓ సర్వేలో తేలింది. ఈ అవార్డును భారత్‌లో ప్రకటించడం వెనక ఉన్న ప్రధాన కారణాల్లో అదీ ఒకటి. ప్రవాస భారతీయ వ్యాపారి నవీన్ జైన్ ఈ బహుమతికి ఆర్థిక సహకారం అందిస్తున్నారు. అందుకే దీనికి 'అను-నవీన్‌జైన్' అవార్డుగా పేరు. ఐరాస లెక్కల ప్రకారం 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా మూడింట రెండొంతుల మంది నీటి ఎద్దడిని ఎదుర్కోనున్నారు. భారత్‌లోనూ నీటి సమస్య అంతే తీవ్రంగా ఉంది. అందుకే ఎక్స్‌ప్రైజ్ రెండో అవార్డు తాగునీటి సమస్యకు పరిష్కారం చూపమంటోంది. దీన్లో భాగంగా గాలి నుంచి నీటిని తీసే సాంకేతికతను అభివృద్ధి చేయమని పిలుపునిచ్చింది. పరికరంతో రోజుకు 2000 లీటర్లు తయారుచేయగలగాలి. అలాగే, లీటరు నీటి తయారీ ఖర్చు రూ.1.50పైసలకు మించి ఉండకూడదు. ఈ విభాగంలో విజేతగా నిలిచే బృందం/సంస్థకు రూ.12 కోట్లు దక్కుతాయి. టాటా గ్రూప్, ఆస్ట్రేలియన్ ఎయిడ్ సంస్థలు ఈ అవార్డుకు ఆర్థిక తోడ్పాటునిస్తున్నాయి. ఈ ప్రక్రియలో 'ఐరాస' కూడా భాగస్వామి. మహిళా భద్రతా అవార్డు విభాగంలో ఫిబ్రవరి నెలాఖరు వరకూ, నీటి విభాగం అవార్డులో మార్చి చివరి వరకూ ప్రతిపాదనలు పంపించవచ్చు. మొదటిదశలో ప్రతిపాదనల్ని పరిశీలించి వాటిలోంచి పరిమిత సంఖ్యలో రెండోదశకు ఎంపికచేస్తారు. ఈ దశలో వ్యాపార విధానాల్ని కూలంకషంగా వివరించాలి. విజేతల్ని 2017 ఆగస్టు నాటికి ప్రకటిస్తారు. ప్రపంచంలో ఎక్కడివారైనా తమ ప్రతిపాదనల్ని పంపొచ్చు. 'ప్రతిపాదనల్ని పంపేవారు సమస్యని ఎదుర్కొన్న, ఎదుర్కొంటున్న వారితో బాగా మాట్లాడండి. అన్ని విధాలుగా సమస్యని అర్థం చేసుకున్నపుడే అన్నిచోట్లా ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని చూపగలరు. మహిళల భద్రతా సమస్యకు సెల్‌ఫోన్ ఆధారంగా పనిచేసే పరికరంకంటే కూడా సులభమైన పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నాం. ఎందుకంటే ఒకప్పుడు సెల్‌ఫోన్లు లేవు. కొన్నేళ్ల తర్వాత ఉండకపోవచ్చు' అని చెబుతారు ఎక్స్‌ప్రైజ్ సీయీవో మార్కస్ షింగెల్స్. 'ఎక్స్‌ప్రైజ్'ను 1995లో అమెరికాకు చెందిన ఇంజినీర్, రచయిత, వ్యాపారవేత్త 'పీటర్ డైమెండిస్' ప్రారంభించారు. ప్రపంచస్థాయి సమస్యలకు ప్రఖ్యాత సంస్థల ఆర్థిక తోడ్పాటుతో ఈ పోటీల్ని నిర్వహిస్తున్నారు. అవార్డుల ఎంపిక బోర్డు సభ్యుల్లో గూగుల్ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్, టెస్లా వ్యవస్థాపకుడు ఎలన్ మస్క్ లాంటి టెక్ ఉద్దండులు ఉన్నారు. విద్యార్థులూ, ఇంజినీర్లే కాకుండా ఎక్స్‌ప్రైజ్ అవార్డుకు పోటీపడేవారిలో సామాన్యులూ ఉంటారు. కొన్నాళ్ల కిందట సముద్రాల ఉపరితలంపైన తేలియాడే చమురు వ్యర్థాలను తొలగించేందుకు ఏర్పాటైన అవార్డుకు ఓ మత్స్యకారుడు దరఖాస్తు పంపాడు. తన చేపల వలకు కొన్ని మార్పులుచేసి ఆ వ్యర్థాలను తొలిగించవచ్చని ప్రతిపాదించాడు. ఆ పోటీల్లోనే మరో వ్యక్తి పాత పచ్చబొట్లని తొలగించే విధానంతో వ్యర్థాలను తొలిగించవచ్చని నమూనా పంపాడు. వారిద్దరూ ఆ పోటీలో తుదివరకూ వెళ్లారు. పైన చెప్పిన అవార్డులతోపాటు ప్రపంచస్థాయిలో మరికొన్ని అవార్డుల్నీ ఎక్స్‌ప్రైజ్ ప్రకటించింది. వాటిలో గ్లోబల్ లెర్నింగ్ ప్రైజ్, అడల్ట్ లిటరసీ ప్రైజ్, ఓషన్ డిస్కవరీ ప్రైజ్... మొదలైనవి ఉన్నాయి. చంద్రుడిపైకి అంతరిక్షనౌకను పంపే ప్రాజెక్టు (లూనార్ ప్రైజ్), అరచేతిమీద పెట్టినపుడు 12 రకాల అనారోగ్యాల్ని గుర్తించే పరికరం అభివృదిథ(ట్రైకార్డర్ ప్రైజ్)... పోటీ తుది దశకు చేరుకున్నాయి.

# వై-తరం, జనరేషన్-వై......!



...మధ్య పుట్టినవాళ్లు ప్రపంచాన్ని లార్డ్స్ మైదానం చేసుకుని క్రికెట్ ఆడేస్తున్నారు. లక్ష్యాల్ని సునాయాసంగా ఛేదిస్తూ కార్పొరేట్ పరుగులో దూసుకుపోతున్నారు. వినూత్నమైన ఐడియాలతో అంకుర సంస్థలకు పెట్టుబడులు సమకూర్చుకుంటున్నారు. వీళ్లకు మానసిక శాస్త్రవేత్తలు ఖరారు చేసిన శాస్త్రీయనామం...వై-తరం, జనరేషన్-వై! 'మీ- జనరేషన్' అన్న ముద్దుపేరూ ఉంది. 'నేను, నాదీ' అన్న భావన ఎక్కువని ఆ పేరు పెట్టినట్టున్నారు. సాంకేతికతకు ప్రాణమిస్తారు కాబట్టి, 'నెట్ జనరేషన్' అనీ, 'గ్లోబల్ జనరేషన్' అనీ పిలుస్తారు. ఈతరం వయసు అటూ ఇటుగా...పదహారు నుంచి ముప్పై అయిదు. అందులోనూ ఇరవైల నుంచి ముప్పైల మధ్య మహా దూకుడు కనిపిస్తుంది. ఆమాటకొస్తే, ఒక్కోతరానికీ ఓ పేరు ఉంది. ప్రతి ఒకట్రెండు దశాబ్దాలకూ ఓ తరం మారిపోతుంది. ప్రతి తరమూ అంతకు ముందున్న తరంతో పోలిస్తే, ఎంతోకొంత భిన్నంగా ఉంటుంది, వేగంగానూ ఉంటుంది. పాతలోని లోపాల్ని సరిచేసుకుని 'అప్‌గ్రేడ్ వెర్షన్'గా ముస్తాబై వచ్చేస్తుంది. మార్కెట్లోకి ఏ కొత్త టెక్నాలజీ వచ్చినా ఆ ఫీచర్స్‌ను అర్థం చేసుకోడానికి కొంత సమయం పడుతుంది. మొదట్లో, అస్సలు కొరుకుడు పడనట్టుగా అనిపిస్తుంది. మెల్లమెల్లగా కిటుకులు తెలుస్తాయి. వై-తరం విషయంలోనూ అదే జరుగుతోంది. మాటతీరు తేడాగా ఉంటుంది, ఆలోచనా విధానం భిన్నంగా అనిపిస్తుంది. ఐడియాలు విచిత్రంగా కనిపిస్తాయి. ఆహార్యంలోనూ అసహజత్వమేదో గోచరిస్తుంది. ఆ చిరుగుల జీన్స్ కుర్రాళ్లని ఎలా అర్థం చేసుకోవాలో తెలియక - ఆఫీసులో సీనియర్ల నుంచి మార్కెట్లో సేల్స్ సిబ్బంది దాకా...అంతా బెంబేలెత్తిపోతున్నారు. ఇలాంటి సమయాల్లో...కొత్త పాతను అర్థం చేసుకోవడం కంటే, పాతే కొత్తను అర్థం చేసుకోవడం న్యాయం, సహజధర్మం కూడా. నయా ఉద్యోగుల్ని బేరీజు వేయడానికి నియామక సంస్థలూ, ఇరవైలలోని ఖాతాదారుల కొనుగోలు మనస్తత్వాన్ని గ్రహించడానికి మార్కెటింగ్ దిగ్గజాలూ, నవ సమాజం తీరుతెన్నుల్ని మదింపువేసే ప్రయత్నంలో మనోవిజ్ఞాన సంస్థలూ వై-తరం మీద లోతైన అధ్యయనాలు ప్రారంభించాయి. ఇదీ ఒకందుకు మంచిదే. లేకపోతే...బాధ్యత తెలియని మనుషులనో, కెరీర్ బావిలో కప్పలనో ఆ కుర్రాళ్ల గురించి రకరకాల విమర్శలు వినిపించేవి. అవన్నీ శుద్ధ తప్పని తేలిపోయింది. వై-తరం యువతీయువకులు కార్పొరేట్ వాతావరణాన్ని ప్రభావితం చేయని కోణమంటూ లేదు. అద్దాల ఆవరణల్ని ఏకఛత్రంగా ఏలేస్తున్న కరడుగట్టిన బాసిజాన్ని ఆ కుర్రకుంకలు పూచికపుల్లతో సమానంగా చూస్తున్నారు. నో 'గుడ్‌మార్నింగ్ సర్'లూ, నో చేతులు కట్టుకోవడాలూ, నో ఓవరాక్షన్లూ, నో పొగడ్తల బిస్కెట్లూ! ఓపికుంటే ఓ 'హాయ్' పడేస్తారు, లేదంటే అదీలేదు. వచ్చీరాగానే కంప్యూటర్‌లో తల దూర్చేస్తారు. మనసులో ఉన్నదే మాట్లాడేస్తారు. మాట్లాడిందే మనసులో ఉంచుకుంటారు. కర్రపెత్తనాలూ, డివైడ్ అండ్ రూల్ పాలసీలూ అస్సలు నచ్చవు. ఎవరో తమ మీద అజమాయిషీ చేయడం ఏమిటని ప్రశ్నిస్తారు. 'సెల్ఫ్ మేనేజ్‌మెంట్'నే ఇష్టపడతారు. తమకు తామే బాసని భావిస్తారు. అంతటితో ఆగకుండా, లీడర్ అన్న పదానికి నిర్వచనాన్నే మార్చేస్తున్నారు. పాతతరం బాసులు అచ్చమైన నాన్‌పర్ఫార్మింగ్ కెప్టెన్లు. 'అద్భుతాలు చేయాలోయ్!' అనడమే తప్పించి, ఆ అద్భుతం ఎలాంటిదో వివరంగా చెప్పలేరు. 'ఇరగదీయాలి' అని పురమాయించడమే కానీ, 'థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ'లో ఎప్పుడూ ఇరగదీసిన దాఖలాలుండవు. వై-తరం పద్ధతే వేరు. పక్కా పర్ఫార్మింగ్ కెప్టెన్లు! లక్ష్యాల కోసం సర్వశక్తులూ ఒడ్డి పోరాడతారు. సిబ్బందితోనూ ఉత్సాహంగా పోరాటం చేయిస్తారు. గెలుపులో వాటా ఇస్తారు, ఓటమిలో బాధ్యత తీసుకుంటారు. రానున్న నాలుగైదు ఏళ్లలో....ప్రపంచ మానవ వనరుల జనాభాలో వై-తరమే సగానికి సగం ఉండబోతోంది. ఇప్పటికే ముప్పై నుంచి నలభైశాతం కార్పొరేట్ కొలువుల్ని వీళ్లే ఆక్రమించేసుకున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ రంగాల్లో అయితే ఆ జనాభా ఎనభై అయిదుశాతాన్ని దాటిపోయిందెప్పుడో! కొత్త కుర్రాళ్ల వ్యవహారశైలి...బేబీబూమర్స్ (1946-64)కూ జనరేషన్ ఎక్స్ (65-79)కూ మింగుడు పడటం లేదు. దీంతో, అద్దాల భవంతుల్లో అగాథం ఏర్పడసాగింది. పని మందగించడం మొదలైంది. ఆ విషయం హెచ్ఆర్ మేనేజర్లకూ అర్థమైపోయింది. ఆఫీసును 'వై-ఫ్రెండ్లీ'గా మార్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. డెలాయిట్ తాజాగా నిర్వహించిన ఓ సర్వే కనుక నిజమైతే...ఇప్పటికిప్పుడు ఏదో ఓ ఉద్యోగంలో సర్దుకుపోతున్న యువతీయువకుల్లో డెబ్భై అయిదుశాతం దాకా...2020 నాటికి ప్రస్తుత కొలువులో కొనసాగే అవకాశం లేదు. అలా అని, 'కుదురుగా ఉండటమే తెలీదు' అని అభాండాలు వేయకండి. ఆ మార్పు జీతం కోసం కానేకాదని స్పష్టంచేస్తున్నారు. జీవితంలో తమను తాము నిరూపించుకోడానికే ఈ ప్రయత్నమని అంటున్నారు. ఆ స్వేచ్ఛాప్రియుల్ని దీర్ఘకాలం పాటూ నిలబెట్టుకోవడం కంపెనీలకు కత్తిమీద సామే. అందుకే, కార్పొరేట్ యాజమాన్యాలు 'హ్యాండిల్ విత్ కేర్' అని హెచ్ఆర్ మేనేజర్లను హెచ్చరిస్తున్నాయి.

నిన్నటిదాకా 'డ్రస్‌కోడ్' పేరుతో సూటూబూటూ తప్పనిసరి చేసిన సంస్థలే ఇప్పుడు, 'టీషర్ట్-జీన్స్ అయినా ఫర్వాలేదు' అని మినహాయింపునిస్తున్నాయి. వర్క్‌ఫ్రమ్ హోమ్‌లకు ఉదారంగా అనుమతినిస్తున్నాయి. 'ఇంట్రాప్రెన్యూర్‌షిప్'ను ప్రోత్సహిస్తూ...ఓపక్క ఉద్యోగం చేస్తూనే సొంత ఐడియాలకు రూపమిచ్చే అవకాశం కల్పిస్తున్నాయి. ఇన్‌మొబీ 'లెర్నింగ్ వాలెట్' పేరుతో ప్రతి ఉద్యోగి ఖాతాలో కొంతడబ్బు వేస్తోంది. ఆ మొత్తంతో కొత్త భాష నేర్చుకోవచ్చు, కొత్త నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. వృత్తిపరంగా ఎదగడానికి అందులోని ప్రతి పైసా ఉపయోగించుకోవచ్చు. ఐబీఎమ్ ఇంకాస్త ముందుకెళ్లి కీలక బృందాలకు సమాంతరంగా షాడో టీమ్స్‌ను ఏర్పాటు చేస్తోంది. అంటే, అసలు సిసలు బోర్డ్‌రూమ్‌లో తలపండిన ప్రొఫెషనల్స్ నిర్ణయాలు తీసుకుంటే, నమూనా బోర్డ్‌రూమ్‌లో పట్టుమని పాతికేళ్లు కూడా లేని కుర్రాడు వ్యూహరచన చేస్తాడు. ఒక్క జీతంరాళ్లతోనే వాళ్లనెవరూ కట్టిపడేయలేరు. బుర్రనిండా సవాళ్లివ్వాలి! ఆ పన్లో అర్థమూ పరమార్థమూ చూపించాలి.

# కాలభైరవా......!





కాలభైరవుడిని పరమేశ్వరుడి పరిపూర్ణ అవతారంగా భావిస్తారు. బ్రహ్మవిష్ణువులను ఆవహించిన అజ్ఞానాన్ని తొలగించడానికి రుద్రుడి భృకుటిలోంచి పుట్టిన ఆ మహాశక్తిమంతుడు... దుష్టశిక్షకుడిగా, గ్రహపీడల్ని తొలగించే దేవుడిగా పూజలు అందుకుంటున్నాడు. వారణాసికి కాలభైరవుడే క్షేత్రపాలకుడు. కార్తికమాసంలో వచ్చే కాలభైరవ జయంతి (నవంబరు 21)ని కాశీ, ఉజ్జయినీ తదితర క్షేత్రాల్లో ఘనంగా నిర్వహిస్తారు.

భైరవః పూర్ణ రూపోహి శంకరస్యపరాత్మనః
మూఢాస్తంవై నజానంతి మోహితాశ్శివమాయయా... అంటుంది శతరుద్రసంహితం. శివపురాణమూ, కాశీఖండమూ కాలభైరవుడి గొప్పదనాన్ని కొనియాడాయి. భైరవుడిని స్మరించుకోవడానికైనా ఓ యోగం ఉండాలంటారు. పక్కనే కాలభైరవక్షేత్రం ఉన్నా చాలా సందర్భాల్లో మనం పట్టించుకోం. లోపలికెళ్లాలన్న ఆలోచనా రాదు. అందుకో కారణం ఉందంటారు ఆధ్యాత్మికవేత్తలు. పరమశివుడు మనల్ని ఓరకమైన మాయాలో పడేస్తాడట. దీంతో... కాలభైరవుడి మహత్తును అర్థం చేసుకోలేకపోతామట. ఆ మాయాపొర తొలగిననాడు... పరమేశ్వరుడి పూర్ణాంశ అయిన కాలభైరవుడు కట్టెదుట దర్శనమిస్తాడు. కాలభైరవ ఉపాసన ప్రాచీనమైంది. భైరవుడిని పూజిస్తే గ్రహ దోషాలూ, అపమృత్యు గండాలూ తొలగిపోతాయనీ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయనీ మంత్రశాస్త్రం చెబుతోంది. కాశీ మహానగరం, ఉజ్జయిని తదితర ప్రాచీన క్షేత్రాల్లో కాలభైరవుడి ఆలయాలున్నాయి. శివపురాణంలో కాలభైరవ వృత్తాంతం ఉంది. ఓసారి మహర్షులకు ఈశ్వర తత్వాన్ని అర్థం చేసుకోవాలన్న జిజ్ఞాస కలిగింది. ఎవరు చెబుతారా అని ఆలోచించారు. సృష్టికర్తను మించిన బ్రహ్మజ్ఞాని ఎవరుంటారు? నేరుగా బ్రహ్మ తపస్సు చేసుకుంటున్న మేరు పర్వతానికి వెళ్లారు. బ్రహ్మదేవుడు కూడా ఆ నిగూఢ రహస్యాన్ని తప్పక బోధిస్తానని మాటిచ్చాడు.

# రక్షణ యాప్స్....!



అపాయాలు ఎప్పుడూ ఇన్ఫర్మేషన్ ఇచ్చి రావు. ఒక అమ్మాయి రొడ్డు వెంట నడుస్తోందంటే వందల, వేల కళ్లు గమనిస్తుంటాయి. పోకిరీలు వెంట పడతారు. రోమియోస్ టీజ్ చేస్తారు. వారిని ఎదుర్కొనే శక్తి అందరికీ ఉండకపోవచ్చు. డొంట్ వర్రీ. అటువంటి వారికి వారి మొబైల్‌లో సెక్యూర్ యాప్‌స ఉంటే అలాంటి పోకిరీల నుంచి షార్‌ప గా ఎస్కేప్ అయ్యే ఛాన్‌స ఉంది. జస్‌ట మీ దగ్గర ఒక స్మార్‌ట ఫోన్ ఉండి, అందులో ఈ సెక్యూర్ యాప్ ఉంటే చాలు. ఒక ధైర్యం మీ వెంట ఉన్నట్టే. అటువంటి సెక్యూర్ యాప్‌స గురించి తెలుసుకుందాం. విత్ యు యాప్ అనేది ఒక ఎమర్జెన్సీ యాప్. మీరు ఆపదలో ఉన్నప్పుడు మీ స్మార్‌ట ఫోన్ పవర్ బటన్ ని రెండు సార్లు ప్రెస్ చేస్తే చాలు మీరు అపాయంలో ఉన్నట్లుగా మీ వాళ్లకు మెసేజ్ పంపుతుంది. మీరు యాప్‌లో సేవ్ చేసిన కాంటాక్ట్సుకు ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి మెసేజ్ వెళ్తుంది. దీంతో మీ వాళ్ల వెంటనే అలెర్‌ట అవుతారు. మెసేజ్ తో పాటు మీరు ఏ ప్లేస్ లో ఉన్నారో గూగుల్ మ్యాప్‌స లొకేషన్ లింక్ కూడా పంపుతుంది. ఈ లొకేషన్ ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి మీరెక్కడున్నారో అప్ డేట్ అవుతూ ఉంటుంది. దీంతో మీరున్న ఎగ్జాట్ లొకేషన్ ని మీ వాళ్లు ఈజీగా తెలుసుకోవచ్చు. ఎవరెవరికి మెసేజ్ వెళ్లాలో వారి మొబైల్ నెంబర్లు ముందుగానే ఈ యాప్ లో సేవ్ చేయాలన్నమాట. గుర్మాహ్ అనే కంపెనీ డిజైన్ చేసిన ఈ యాప్ ఎప్పటికప్పుడూ ఇండియాలో జరుగుతున్న క్రైమ్ కి సంబంధించిన డీటెయిల్‌స కూడా అప్ డేట్ చేస్తూ ఉంటుంది. ఎమర్జెన్సీ సిట్యువేషన్‌లో ఎలా బయటపడాలో టిప్‌స కూడా అందిస్తుంది. ఇదొక మోస్‌ట అక్యూరేట్ అండ్ పవర్ ఫుల్ ఫ్యామిలీ లొకేటర్ యాప్. ఇది మీ స్మార్‌ట ఫోన్‌లో లేటెస్‌ట జీపీఎస్ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది.





## సెంటిమెంట్ వర్కౌట్ అవుద్దా

సంక్రాంతికి వస్తున్నాం అనే టైటిల్ గురించి గత నాలుగైదు రోజులుగా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. వచ్చే ఏడాది సంక్రాంతికి అనిల్ రావిపూడి, వెంకీమామ సినిమాను బరిలోకి దించాలని దిల్ రాజు ప్రయత్నం చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. శతమానం భవతి 2 చిత్రాన్ని సంక్రాంతి బరి నుంచి తప్పించినట్టుగా అనిపిస్తోంది. వెంకటేష్ తన స్థాయిలో ఎప్పుడూ ఏదో ఒకటి కొత్తగా ప్రయత్నిస్తుంటాడు. గురు అయినా ఎఫ్ 2 వంటి కామెడీ చిత్రాలైనా సరే వెంకీమామ ఎప్పుడూ ప్రేక్షకులను మెప్పించేందుకు కష్టపడుతుంటాడు. ఈ మధ్య కాలంలో వెంకీమామ టైమింగ్‌ను వాడుకున్నది మాత్రం అనిల్ రావిపూడి అని చెప్పుకోవచ్చు. ఎఫ్ 2, ఎఫ్ 3 సినిమాలు కొన్ని సార్లు క్రింజ్ అనిపించొచ్చు. ఇదేం కామెడీ.. ఇవేం సినిమాలు అని అనిల్ రావిపూడి మీద ట్రోలింగ్ రావొచ్చు. కానీ వెంకీ మామ ఇంతలా కామెడీ చేసి చాలా కాలమే అయింది. అప్పుడెప్పుడో త్రివిక్రమ్ రైటింగ్‌లో వెంకీ మామ నవ్వులు పూయించాడు. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరీ రేంజ్‌లో నవ్వించిన చిత్రాలు చాలా తక్కువ. ఎఫ్ 2, ఎఫ్ 2లో వెంకీ మామ ప్రేక్షకుల్ని బాగానే నవ్వించాడు. ఎంతో సీరియల్ మోడ్‌లో ఉన్న పాత్రలో వెంకీ మామ సైంధవ్‌గా చేస్తే జనాలు అంతగా రిసీవ్ చేసుకోలేదు. అందుకే వెంకీ మామ ఇకపై వినోదాత్మక చిత్రాలు చేయాలని చూస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే వెంకీ మామ ఓ కథకు ఓకే చెప్పాడని, పూర్తి వినోదాత్మకంగా ఆ స్క్రిప్ట్‌ను అనిల్ రావిపూడి మలిచాడని సమాచారం. ఈ మూవీకి సంక్రాంతికి వస్తున్నాం అనే క్యాచీ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టుగా టాక్. ఈ మూవీకి 50 కోట్ల బడ్జెట్ అవుతుందని లెక్కలు వినిపిస్తున్నాయి. ఈ మూవీలో మీనాక్షి చౌదరిని హీరోయిన్‌గా తీసుకుంటారని సమాచారం. అయితే సంక్రాంతి సెంటిమెంట్‌ను బేస్ చేసుకుని ఈ సారి కూడా దిల్ రాజు బరిలోకి దిగాలని ఫిక్స్ అయ్యాడు. మరి ఈ సంక్రాంతి సెంటిమెంట్.. ఈ సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాకు కలిసి వస్తుందా? లేదా? అన్నది చూడాలి.

సంక్రాంతి సీజన్‌లో వచ్చిన ఎఫ్ 2 బాగాన ఆడింది. వంద కోట్ల క్లబ్బులో చేరింది. కానీ ఎఫ్ 3 మాత్రం అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఎఫ్ 3 చిత్రానికి ఆశించినంత వసూళ్లు రాలేదని సమాచారం.

## 'విశ్వంభర'లో మరో ఇద్దరు..



మెగాస్టార్ చిరంజీవి లేటెస్ట్ మూవీ విశ్వంభర ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. అయితే తాజాగా ఈ మూవీ సెట్స్‌లో మరో ఇద్దరు హీరోయిన్లు జాయిన్ అయినట్లు తెలుస్తోంది.

బింబిసార డైరెక్టర్ వశిష్టతో చిరంజీవి చేస్తున్న 'విశ్వంభర' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ మొదలుపెట్టిన ఈ చిత్రంలో తాజాగా మరో ఇద్దరు హీరోయిన్లు జాయిన్ అయ్యారు.

యంగ్ బ్యూటీ ఈషా చావ్లాకి విశ్వంభరలో అవకాశం దక్కినట్లు సమాచారం. నటుడు సాయి కుమార్ కొడుకు ఆది హీరోగా వచ్చిన 'ప్రేమ కావాలి' సినిమాతో గుర్తింపు తెచ్చుకుంది. ఈషా. ప్రస్తుతం విశ్వంభరలో ఆమె ఓ ముఖ్యమైన పాత్రలో కనిపించబోతుందట.

ఇక హుషారు మూవీ ఫేమ్ రమ్య పసుపులేటి కూడా ఈ సెట్స్‌లో జాయిన్ అయింది. తాజాగా హైదరాబాద్‌లో జరుగుతున్న షూటింగ్ సెట్‌లో చిరంజీవితో తీసుకున్న ఫొటోను షేర్ చేస్తూ ఈ విషయాన్ని ప్రకటించింది రమ్య. మెగాస్టార్ పక్కన నటించే, డ్యాన్స్ చేసే అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉంది.. ఈ ఛాన్స్ ఇచ్చిన డైరెక్టర్ వశిష్టకి థ్యాంక్స్ అంటూ ఆమె పోస్ట్ పెట్టింది.

ఇక ఈ చిత్రంలో త్రిష మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. అలానే హీరోయిన్ సురభి కూడా ఈ మూవీలో నటిస్తుంది. దీంతో మొత్తానికి ఇప్పటికే విశ్వంభరలో నలుగురు హీరోయిన్లు అయ్యారు. అయితే ఈ సినిమాలో భారీ తారాగణం ఉంటుందని ఇప్పటికే వశిష్ట పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. దానికి తగ్గట్లే స్టార్ క్యాస్టింగ్‌ను అనౌన్స్ చేస్తున్నారు. మరి ఇతర పాత్రలకి ఇంకెవరు వస్తారో చూడాలి. ఈ సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్‌ను యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎమ్ ఎమ్ కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. ధీమాగాఈ ప్రాజెక్ట్ గురించి వశిష్ట చాలా ధీమాగా ఉన్నాడు. చిరంజీవి కెరీర్‌లోని టాప్ 3 సినిమాల్లో ఒకటిగా విశ్వంభర నిలుస్తుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆడియన్స్‌ను థ్రిల్ చేసే కొత్త ప్రపంచాన్ని ఈ సినిమా కోసం సృష్టిస్తున్నట్లు తెలిపాడు. ఇక 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సినిమాలానే విశ్వంభర కూడా భారీ హిట్ అవుతుందంటూ చెబుతున్నాడు. గతంలో కూడా ఈ చిత్రం గురించి వశిష్ట ఇలాంటి కామెంట్స్‌యే చేశారు. ఒకప్పటి మెగాస్టార్‌ను అభిమానులకు, ఇప్పటి ఆడియన్స్‌కి కూడా నచ్చే విధంగా సినిమాను ప్రెజెంట్ చేస్తున్నా అన్నాడు. కళ్యాణ్ రామ్‌తో వశిష్ట తీసిన బింబిసార సినిమా భారీ హిట్‌గా నిలిచింది. అనంతరం చిరుకి వశిష్ట చెప్పిన స్టోరీ నచ్చడంతో విశ్వంభరకి ఓకే చెప్పేశారు. ఇటీవల భోళా శంకర్‌గా వచ్చిన చిరు ఆడియన్స్‌ను మెప్పించలేకపోయారు.







## మౌనికపై మనోజ్ ప్రేమ

మంచు మనోజ్ తాజాగా తమ పెళ్లి రోజు సందర్భంగా భార్య మౌనికపై ప్రేమను కురిపించాడు. ఏది ఏమైనా, ఏం ఎదురైనా, ఏం వచ్చినా కూడా తన ప్రాణాలు అడ్డు పెట్టి రక్షిస్తానంటూ, జాగ్రత్తగా చూసుకుంటాను అంటూ.. భార్య మీద తనకున్న అనంతమైన ప్రేమను చూపించాడు. మంచు మనోజ్ భూమా మౌనికల పెళ్లి గత ఏడాది జరిగిన సంగతి తెలిసిందే. మార్చి 3న 2023లో మంచు మనోజ్, భూమా మౌనికల పెళ్లి ఘనంగా జరిగింది. ఇక పెళ్లై ఏడాది అవుతున్న సందర్భంగా మంచు మనోజ్ తన భార్య మీద ప్రేమను కురిపించాడు. ఈ ఏడాది ప్రయాణానికి సంబంధించిన విషయాలను పంచుకున్నాడు. ప్రతీ క్షణం ఎంతో ఆనందంగా గడిచిందని చెప్పుకొచ్చాడు. ఇప్పుడు ఎప్పుడూ ఇలానే ప్రేమిస్తుంటాను అంటూ మౌనిక మీద ప్రేమను కురిపించాడు. 'నా ప్రియమైన భార్య మౌనికకు పెళ్లి రోజు శుభాకాంక్షలు.. నీతో ఉన్న ప్రతీ క్షణం ఎంతో సంతోషంగా గడుస్తుంటుంది.. నిన్ను, ధైరవ్‌ను నా జీవితంలోకి పంపిన ఆ దేవుడ్ని థాంక్స్.. మన బిడ్డ కూడా త్వరలోనే రాబోతోన్నాడు.. నీ రాకతో నా జీవితం పూర్తిగా మారిపోయింది.. ఎంతో అద్భుతంగా సాగుతోంది.. మీ అమ్మనాన్నల్లా నిన్ను నేను చూసుకోలేకపోవచ్చు గానీ.. నిన్ను మాత్రం జీవితాంతం రక్షిస్తూ ఉంటా.. నా జీవితంలో నీకు ప్రత్యేక స్థానం ఉంటుంది.. ఏం జరిగినా సరే నిన్ను నా ప్రాణాలు అడ్డు పెట్టి రక్షిస్తూ ఉంటా.. ఇంకా ఇలాంటి రోజులెన్నో మనం జరుపుకోవాలి.. పెళ్లి రోజు శుభాకాంక్షలు భార్యామణి.. నా జీవితపు ప్రేమవి నువ్వే'.. అంటూ ఇలా మంచు మనోజ్ వేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇక వెడ్డింగ్ యానివర్సరీ సందర్భంగా ఫ్యామిలీని బయటకు తీసుకెళ్లినట్టుగా కనిపిస్తోంది. ఈ మేరకు మనోజ్ షేర్ చేసిన వీడియో, ఫోటోలు నెట్టింట్లో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మంచు మనోజ్ ప్రస్తుతం బుల్లితెరపై టాక్ షోలు చేస్తున్నాడు. సినిమాలతోనూ బిజీగా ఉన్నాడు. వాట్ ది ఫిష్ అనే చిత్రాన్ని లైన్‌లో పెట్టిన సంగతి తెలిసిందే. కరోనా కంటే ముందు అహం బ్రహ్మాస్మి అనే సినిమాను అనుకున్నాడు. కానీ ఆ సినిమాను ఇప్పుడు పక్కన పె పెట్టేసిన సంగతి తెలిసిందే.



## బాలీవుడ్ స్టార్ ఎంట్రీ!



పుష్ప 2 సినిమా ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి ఆగస్టు 15న అనుకున్న టైమ్‌కి సినిమాను రిలీజ్ చేయాలని బన్నీ అనుకుంటున్నాడు. అయితే తాజాగా ఈ సినిమా గురించి మరో క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప 2 సినిమా కోసం ఆడియన్స్ తెగ ఎదురుచూస్తున్నారు. సుకుమార్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం గురించి రోజుకో న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో మరో స్టార్ యాక్టర్ కూడా నటిస్తున్నాడంటూ ప్రచారం జరుగుతోంది. ఓ ముఖ్యమైన పాత్ర కోసం ఆ బాలీవుడ్ స్టార్‌ను రంగంలోకి దింపుతున్నారని టాక్.

సంజయ్ దత్ ఎంట్రీ!.... లేటెస్ట్ టాక్ ప్రకారం బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కోసం పుష్ప 2లో ఓ కీలక పాత్రను ప్లాన్ చేశారట. సినిమాలో ఓ హై పాయింట్ దగ్గర సంజయ్ దత్ పాత్ర ఎంట్రీ ఇస్తుందట. డాన్ క్యారెక్టర్‌లో సంజయ్ కనిపిస్తారని అంటున్నారు. కేజీఎఫ్ 2లో సంజయ్ దత్ చేసిన అధీర పాత్రకి సూపర్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. విలన్ రోల్‌లో సంజయ్ ఇరగదీశాడు. దీంతో పుష్ప 2 సినిమాలో సంజయ్ దత్ ఉంటే హిందీలో సినిమాకి ఇంకా ప్లస్ అవుతుందని మూవీ టీమ్ భావిస్తుందంట. అయితే ఇది కేవలం సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారమే. కానీ ఇప్పటివరకూ మూవీ టీమ్ దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ ఈ సీక్వెల్‌లో పుష్పలో ఉన్న పాత్రలతో పాటు కొన్ని కొత్త క్యారెక్టర్స్ కూడా ఉంటాయని తెలిసింది. ఇక భన్వర్ సింగ్ షెకావత్ క్యారెక్టర్ చేస్తున్న ఫహాద్ ఫాజిల్ పుష్ప 2లో సినిమా మొత్తం ఉంటారని టాక్. ఎందుకంటే పుష్పలో సెకండాఫ్‌లో ఈ క్యారెక్టర్ ఎంట్రీ ఇచ్చింది. ఇక ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ ఎత్తున నిర్మించింది. దేవి శ్రీ ప్రసాద్ సినిమాకి మ్యూజిక్ అందిస్తున్నారు. ఆగస్టు 15న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. పుష్ప 3ఇక ఇటీవల పుష్ప 3పై కూడా అల్లు అర్జున్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. పుష్పను ఒక ఫ్రాంచైజీగా మార్చాలనే ఆలోచన తమకి ఉందని, కనుక పుష్ప 3పై ఆశలు పెట్టుకోవచ్చంటూ డైరెక్ట్‌గానే చెప్పాడు బన్నీ. అయితే పుష్ప 3 వెంటనే రాకపోవచ్చని.. కానీ తీసే అవకాశం చాలా ఎక్కువ ఉందంటూ చెప్పుకొచ్చాడు. నిజానికి పుష్ప సినిమాను కేవలం ఒక పార్ట్‌గానే తీద్దామని అనుకున్నారు. కానీ షూటింగ్ మొదలైన తర్వాతే రెండు భాగాలుగా మార్చాలనే ఆలోచన వచ్చింది. ఇది సినిమాకి బాగా ప్లస్ అయింది. పుష్ప సినిమా భారీ హిట్ కొట్టడంతో పార్ట్ 2పై అంచనాలు భారీగా పెరిగాయి.



## టాలీవుడ్ ఎంట్రీపై రియాక్షన్..



ప్రేమలు సినిమా మార్చి 8న తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే మలయాళంలో హిట్ అయిన ఈ చిత్రంపై తెలుగులోనూ మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ మూవీ హీరోయిన్ టాలీవుడ్ ఎంట్రీపై కామెంట్స్ చేసింది. మాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ 'ప్రేమలు' సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరేందుకు పరుగులు పెడుతోంది. నస్లెన్, మమిత బైజు జంటగా నటించిన ఈ చిత్రం డబ్బింగ్ వెర్షన్ మార్చి 8న తెలుగులో కూడా రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే సినిమాను ప్రమోట్ చేస్తూ హైదరాబాద్‌లో పలు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చింది మూవీ టీమ్. ఈ సందర్భంగా హీరోయిన్ మమిత తన టాలీవుడ్ ఎంట్రీపై ఫస్ట్ టైమ్ రియాక్ట్ అయింది. "టాలీవుడ్ నుంచి ఆఫర్లు వస్తున్నాయి. అయితే నాకు ముందు తెలుగు బాగా నేర్చుకోవాలని ఉంది. అప్పుడే స్క్రిప్ట్‌ను బాగా అర్థం చేసుకొని మంచి పెర్ఫామెన్స్ ఇచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. తెలుగులో మంచి రోల్స్ చేయాలని నాకు ఉంది." అంటూ మమిత చెప్పుకొచ్చింది. ప్రేమలు సినిమా రిలీజైన దగ్గరి నుంచి ఈ చిత్రం గురించి అలానే మమిత గురించి సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతుంది. ముఖ్యంగా మమితకి అయితే ఫ్యాన్ ఫాలోయింగ్ భారీగా పెరిగింది. ఆమె టాలీవుడ్ ఎంట్రీకి కూడా ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇక ప్రేమలు తెలుగు వెర్షన్ రిలీజ్ అయ్యాక ఈ బ్యూటీకి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది.

ఇక ఈ హీరోయిన్.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి పెద్ద ఫ్యాన్. సాధారణంగానే మాలీవుడ్‌లో బన్నీకి సూపర్ క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. కానీ పుష్ప సినిమాతో అది డబుల్ అయింది. కానీ మమిత తాను ఎప్పటి నుంచో అల్లు అర్జున్‌కి పెద్ద ఫ్యాన్ అంటూ పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఆయన సినిమాలు మిస్ అవ్వకుండా చూస్తానని ప్రతీ చిన్న డిటైల్ ఇంటర్వ్యూలో చెప్పింది. అలానే ప్రేమలు మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో జరిగిన సమయంలో బన్నీ ఇంటి ముందు నుంచే ట్రావెల్ చేసినట్లు కూడా చెప్పుకొచ్చింది. ఒక్కసారైనా బన్నీ కనిపిస్తారేమోనని ఎదురుచూసినట్లుగా చెప్పింది. ఈ ఇంటర్వ్యూ వీడియోలను బన్నీ ఫ్యాన్స్ ట్రెండ్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీకి అల్లు అర్జున్‌తో వర్క్ చేసే ఛాన్స్ దొరకొచ్చు అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఈ రొమాంటిక్ కామెడీ-డ్రామాగా తెరకెక్కిన ప్రేమలు చిత్రంలో శ్యామ్ మోహన్ ఎం, మీనాక్షి రవీంద్రన్, అఖిలా భార్గవన్, అల్తాఫ్ సలీం, మాథ్యూ థామస్, సంగీత్ ప్రతాప్‌లు కీలక పాత్రలు పోషించారు. విష్ణు విజయ్ ఇచ్చిన మ్యూజిక్ కూడా సినిమాకి ప్లస్ అయింది. మరి ఈ చిత్రం తెలుగులో రిలీజ్ అయ్యాక ఎంత సక్సెస్ అవుతుందో చూడాలి మరి.

## స్పీడు పెంచిన రవితేజ..



మాస్ మహారాజా రవితేజ హిట్ ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళ్లిపోతున్నాడు. ఇక వచ్చే నెలలో మరో సినిమాను రవితేజ అనౌన్స్ చేయబోతున్నట్లు టాక్. రవితేజ ప్రస్తుతం అమెరికాలో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్నారు. ఆయన కుటుంబంతో కలిసి న్యూయార్క్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పది రోజుల తర్వాతే రవితేజ తిరిగి హైదరాబాద్ రానున్నారు. అయితే వచ్చిన వెంటనే మాస్ మహరాజ మరో సినిమాను అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం వెకేషన్ కోసం మిస్టర్ బచ్చన్ షూటింగ్‌కి చిన్న బ్రేక్ తీసుకున్నారు రవితేజ. ప్రస్తుతం ఇద్దరు యంగర్ డైరెక్టర్స్‌తో రవితేజ చర్చలు జరుపుతున్నారు. అందులో ఒకరు 'జాతి రత్నాలు' డైరెక్టర్ అనుదీప్ కావడం విశేషం. ఇప్పటికే అనుదీప్.. రవితేజకు స్క్రిప్ట్ మొత్తం చెప్పి ఓకే చేశారని టాక్. ఇక ప్రొడక్షన్ కంపెనీ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓకే చేసిన వెంటనే సినిమా అనౌన్స్ చేస్తారట. అలానే మరో కొత్త డైరెక్టర్‌తో కూడా రవితేజ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఏడాదికి కనీసం రెండు లేదా మూడు చిత్రాలను రిలీజ్ చేయాలని రవితేజ ప్లాన్ చేస్తున్నారు. దానికి తగ్గట్లే గతేడాది వాల్తేరు వీరయ్య, రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు చిత్రాలను రిలీజ్ చేశారు రవితేజ. ఇందులో మెగాస్టార్ చిరంజీవితో కలిసి చేసిన వాల్తేరు వీరయ్య చిత్రం బ్లాక్ బస్టర్ అయింది. రావణాసుర ఫ్లాప్ కాగా టైగర్ నాగేశ్వరరావు ఫర్వాలేదనిపించింది. ఇక ఈ ఏడాది ఇప్పటికే ఈగల్ సినిమాను రిలీజ్ చేశారు రవతేజ. ఇది బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టింది. ఇప్పుడు మిస్టర్ బచ్చన్ షూటింగ్‌లో ఉన్న రవి.. ఇది పూర్తయిన వెంటనే కొత్త సినిమా సెట్స్‌లోకి అడుగుపెడతారట. ఇలా వరుస సినిమాలతో మాస్ మహారాజా మంచి జోరు మీద ఉన్నారు.

## శ్రీవారి సన్నిధిలో 'ఖుషి' స్టార్

ఆమె సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలతో వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉన్నాం హీరోయిన్ సమంత మరోసారి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలతో వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే ఈసారి తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. గత ఏడాది కాలంగా సినిమా లకు దూరంగా ఉంటూ, షూటింగ్స్ కు దూరంగా ఉంటున్న సమంత తిరిగి షూటింగ్స్ కు హాజరు అవ్వబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. మొదట ఆమె ఏ సినిమా షూట్ లో పాల్గొనబోతుంది అనేది క్లారిటీ లేదు. అయితే షూటింగ్ కు ముందు సమంత శ్రీవారిని దర్శించుకున్నట్లుగా సమాచారం అందుతోంది. మళ్ళీ ఇన్నాళ్ళకు స్వామి వారిని దర్శించుకున్న సమయంలో సాంప్రదాయబద్ధమైన వస్త్రాల్లో సమంత కనిపించింది. ఆమె లుక్ కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య మయోసైటిస్ కారణంగా మొహం లో కల లేకుండా పోయింది. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్న సమంత ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యంగా మారిందని ఈ వీడియో లో చూస్తే అర్థం అవుతోంది. సోమవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో స్వామి వారిని సమంత దర్శించుకుంది. సమంతకు తిరుమల అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. సమంత వెళ్లే సమయంలో మరియు వచ్చే సమయంలో కూడా కెమెరా లు ఆమె చుట్టు ముట్టాయి.

బాద్‌షాను టెన్షన్ పెట్టిన

అంబానీ ఆమె తదుపరి సినిమాల గురించి ప్రశ్నించేందుకు ప్రయత్నించినా కూడా ఆమె నవ్వుకుంటూ వెళ్లింది. ఆమె మీడియాతో మాట్లాడకుండానే అక్కడ నుంచి వెళ్లి పోయారు. సమంత గత ఏడాది ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా లో విజయ్ దేవరకొండకు జోడీగా నటించిన విషయం తెల్సిందే.




## మన్మథుడు లవ్లీ జోడి..



ఇక నాగార్జున కెరీర్ లో ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమాలలో మన్మథుడు కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు ఆరు పదుల వయసు దాటినా కూడా ఇంకా యువ మన్మథుడి తరహాలోనే కనిపించే నాగార్జున తనకంటూ ఒక ప్రత్యేకమైన స్టార్ ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు. కమర్షియల్ సినిమాలు మాత్రమే కాకుండా ప్రయోగాత్మకమైన సినిమాలు చేయడంలోనూ ఆయన స్టైలే వేరు అని చాలా సార్లు నిరూపించాడు. ఇక ఆయన నుంచి ఎలాంటి సినిమా వచ్చినా కూడా అందులో ఏదో ఒక డిఫరెంట్ కంటెంట్ ఉంటుంది అని చెప్పవచ్చు. ఇక నాగార్జున కెరీర్ లో ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమాలలో మన్మథుడు కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. విజయభాస్కర్ దర్శకత్వం లో వచ్చిన ఈ సినిమాకు త్రివిక్రమ్ స్టోరీ డైలాగ్స్ అందించారు. ఇప్పటికీ సినిమాలోని కామెడీ సీన్స్ సోషల్ మీడియాలో మీమ్స్ రూపంలో వైరల్ అవుతూనే ఉంటాయి. అంతే కాకుండా నాగ్ అభి క్యారెక్టర్ లోని సీన్స్ ఎవరు మర్చిపోలేరు. ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే క్యూట్ లవ్ స్టోరీ కూడా సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. ముఖ్యంగా మహీ క్యారెక్టర్ కూడా చాలా బాగా హైలెట్ అయింది. చూడగానే అందమైన చిరునవ్వుతో ఆకట్టుకున్న ఆ అమ్మాయి అసలు పేరు అషు. ప్రస్తుతం కూడా ఆమె ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఎందుకంటే చాలా రోజుల తర్వాత అషు హైదరాబాద్ లో కనిపించింది.

# క్రెడిట్ కార్డు డ్యూ డేట్‌ను మార్చవచ్చా.....?

## ఈ సింపుల్ స్టెప్స్‌తో డ్యూ డేట్ మార్చేయండిలా..!



వినియోగదారులు తమ క్రెడిట్ కార్డ్ చెల్లింపుల గడువు తేదీలను గుర్తుంచుకోవడంలో తరచుగా విఫలమవుతారు. కొన్నిసార్లు గడువును మర్చిపోయి జరిమానాల బారిన పడతారు. దీంతో యూజర్ల క్రెడిట్ స్కోర్‌ను కూడా ప్రభావితం అవుతుంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డు తీసుకునే సమయంలో ప్రతి నెలా మధ్యలో బిల్లు వచ్చేలా సెట్ అయ్యి వచ్చే కార్డులతో అసలు సమస్యగా ఉంటుంది. ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డు వినియోగం బాగా పెరిగింది. ప్రతి ఒక్కరి దగ్గర రెండు నుంచి మూడు క్రెడిట్ కార్డులు ఉండడం పరిపాటిగా మారింది. అయితే క్రెడిట్ కార్డ్ బిల్లులపై గడువు తేదీని ట్రాక్ చేయడం యూజర్లకు కష్టంగా పరిణమించింది. వినియోగదారులు తమ క్రెడిట్ కార్డ్ చెల్లింపుల గడువు తేదీలను గుర్తుంచుకోవడంలో తరచుగా విఫలమవుతారు. కొన్నిసార్లు గడువును మర్చిపోయి జరిమానాల బారిన పడతారు. దీంతో యూజర్ల క్రెడిట్ స్కోర్‌ను కూడా ప్రభావితం అవుతుంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డు తీసుకునే సమయంలో ప్రతి నెలా మధ్యలో బిల్లు వచ్చేలా సెట్ అయ్యి వచ్చే కార్డులతో అసలు సమస్యగా ఉంటుంది. ఎందుకంటే వాటి డ్యూ డేట్ ప్రతి నెలా నాలుగో తారీఖున ఉన్నా మన జీతం విషయంలో ఏదైనా సమస్య వస్తే చెల్లింపులను ప్రభావితం చేస్తుంది. అయితే ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డు బిల్లు రీసెట్ చేయడం కుదురుతుందా? అని చాలా మంది సెర్చ్ చేస్తూఉంటారు. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డు బిల్లు డ్యూ డేట్ ఎలా రీసెట్ చేయాలో? ఓ సారి చూద్దాం. క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ సైకిల్ మార్పు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తన తాజా సలహాలో క్రెడిట్ కార్డ్ జారీచేసేవారిని కనీసం ఒక్కసారైనా తమ క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ సైకిల్‌ను సవరించుకునే అవకాశాన్ని అందించమని కోరింది. 7 మార్చి 2024న విడుదల చేసిన 'మాస్టర్ డైరెక్షన్: క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ జారీ, ప్రవర్తనా దిశలు 2022కి చేసిన సవరణలో సెంట్రల్ బ్యాంక్ ఈ విషయంలో సౌలభ్యాన్ని అందించడానికి కార్డ్ హోల్డర్‌లకు ఈ ఎంపికను అందించాలి. కార్డ్ హోల్డర్ల సౌలభ్యం ప్రకారం క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ సైకిల్‌ను కనీసం ఒక్కసారైనా సవరించండి.

## హోమ్‌లోన్ ఖాతాదారులకు ఆ బ్యాంకు షాక్.. భారీగా వడ్డీ రేట్ల పెంపు




తాజాగా అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన రెపో-లింక్డ్ హోమ్ లోన్ వడ్డీ రేట్లను 10 నుంచి 15 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అందించే గృహ రుణాల వడ్డీ రేటు ఇప్పుడు 9.2 శాతం నుండి 9.8 శాతానికి చేరుకుంది. జూలై 1, 2023 నుండి అమలులోకి వచ్చే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ మధ్య విలీనం నేపథ్యంలో ఈ సర్దుబాటు జరిగింది. సొంతిల్లు అనేది భారతదేశంలోని ప్రతి పేదవాడితో పాటు మధ్యతరగతి ఉద్యోగుల కల. ఈ కలను నెరవేర్చుకోవడానికి పొదుపు చేసుకున్న సొమ్ముతో పాటు బ్యాంకు లోన్లు తీసుకోవడం పరిపాటి. ఇలాంటి వారిని ఆకర్షించడానికి బ్యాంకుల అతి తక్కువ వడ్డీతో లోన్లను అందిస్తూ ఉంటాయి. అయితే తాజాగా అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన రెపో-లింక్డ్ హోమ్ లోన్ వడ్డీ రేట్లను 10 నుంచి 15 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అందించే గృహ రుణాల వడ్డీ రేటు ఇప్పుడు 9.2 శాతం నుండి 9.8 శాతానికి చేరుకుంది. జూలై 1, 2023 నుండి అమలులోకి వచ్చే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ మధ్య విలీనం నేపథ్యంలో ఈ సర్దుబాటు జరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం వడ్డీ రేట్లలో మార్పు విలీనానికి కారణమైంది. ఇది రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేట్ (ఆర్‌పీఎల్ఆర్) నుంచి వైదొలగడానికి దారితీసింది. ఈ నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ గృహ రుణ వడ్డీ రేట్ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో గృహ రుణాలపై వర్తించే వడ్డీ రేటు ఆర్‌పీఎల్ఆర్‌కు బదులుగా ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్ (ఈబీఎల్ఆర్)కి లింక్ చేయబడుతుందని బ్యాంక్ స్పష్టం చేసింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ విలీనం రోజున, వడ్డీ రేటు (ఆర్ఓఐ)లో ఎటువంటి మార్పు ఉండదు. అలాగే భవిష్యత్‌లో ఏవైనా మార్పులు ఈబీఎల్ఆర్ ఆధారంగా ఉంటాయని పేర్కొంది.

**రెపో-లింక్డ్ లెండింగ్ రేట్, రెగ్యులేటరీ వర్తింపు**

రెపో-లింక్డ్ లెండింగ్ రేటు నేరుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటుతో ముడిపడి ఉంది. ఇది ద్రవ్యోల్బణం నియంత్రణ సంకేతాల కారణంగా ఏప్రిల్ 2023 నుంచి 6.50 శాతం వద్ద స్థిరంగా ఉంది. ముఖ్యంగా మానిటరీ పాలసీ కమిటీ మే 2022 నుంచి మొత్తం 250 బేసిస్ పాయింట్ల రెపో రేటు పెంపుదల శ్రేణిని ప్రారంభించింది. ఈ కలను నెరవేర్చుకోవడానికి పొదుపు చేసుకున్న సొమ్ముతో పాటు బ్యాంకు లోన్లు తీసుకోవడం పరిపాటి. ఇలాంటి వారిని ఆకర్షించడానికి బ్యాంకుల అతి తక్కువ వడ్డీతో లోన్లను అందిస్తూ ఉంటాయి. అయితే తాజాగా అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన రెపో-లింక్డ్ హోమ్ లోన్ వడ్డీ రేట్లను 10 నుంచి 15 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అందించే గృహ రుణాల వడ్డీ రేటు ఇప్పుడు 9.2 శాతం నుండి 9.8 శాతానికి చేరుకుంది. జూలై 1, 2023 నుండి అమలులోకి వచ్చే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ మధ్య విలీనం నేపథ్యంలో ఈ సర్దుబాటు జరిగింది.

## రక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఎకానా క్రికెట్ స్టేడియంలో అద్భుతమైన రీతిలో భారీ 'హెల్మెట్' ఇన్‌స్టాలేషన్‌ను ఆవిష్కరించిన ఎస్‌బిఐ

లక్నో, 29 మార్చి 2024: దేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ భీమా సంస్థలలో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి)తో కలిసి లక్నోలోని జట్టు హోమ్ గ్రౌండ్ భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియం వద్ద అద్భుతమైన 'లార్జర్-దేన్-లైఫ్' హెల్మెట్ ఇన్‌స్టాలేషన్‌ను ఆవిష్కరించింది. 27 అడుగుల ఎత్తు మరియు 34 అడుగుల వెడల్పుతో ఆకట్టుకునే రీతిలోని ఈ హెల్మెట్ ఇన్‌స్టాలేషన్ స్టేడియం యొక్క ప్రధాన ద్వారం వద్ద ప్రముఖంగా ఉంచబడింది, ఇది స్టేడియం సందర్శించే క్రికెట్ అభిమానులకు మరియు నగర జనాభాకు విజువల్ ట్రీట్‌గా ఉంటుంది. గంభీరమైన రీతిలో భారీ స్థాయి లో నిర్మించిన ఈ హెల్మెట్ నిర్మాణం వెనుక ఉన్న లక్ష్యం ఏమిటంటే, ఆన్ ఫీల్డ్ మరియు ఆఫ్-ఫీల్డ్ రక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి సంభాషణను ప్రోత్సహించడం ద్వారా జీవిత బీమా యొక్క ఆవశ్యకత ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం. క్రికెట్ ప్రేమికుల దృష్టిని ఆకర్షిస్తూ, ప్రత్యేకమైన నిర్మాణం లక్నో నగరంలోని స్థానికులకు 'లైఫ్ ప్రొటెక్షన్ సే బడా కుచ్ నహీ' అని తెలియజేయడానికి ఉద్దేశించబడింది, దుర్ఘటనలు నుండి అవసరమైన రక్షణతో ఒకరి జీవితాన్ని రక్షించుకోవడం ను ఉద్ఘాటిస్తుంది. 'లార్జర్ దేన్-లైఫ్' హెల్మెట్‌ను ఆవిష్కరణ కార్యక్రమం లో చీఫ్ అఫ్ బ్రాండ్, కార్పొరేట్ కమ్యూనికేషన్ సీఎస్ఆర్ , ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ శ్రీ రవీంద్ర శర్మ తో పాటుగా లక్నో డిసిపి ట్రాఫిక్, శ్రీ సల్మంతజ్ జాఫర్ తాజ్ పాటిల్, శ్రీ కమలేష్ కుమార్ దీక్షిత్, డిసిపి ఉమెన్ క్రైమ్ సేఫ్టీ, లక్నోబీ మరియు శ్రీ రాహుల్ రాహి, ప్రాంతీయ డైరెక్టర్- లక్నో, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ఇతర గౌరవనీయ ప్రముఖులు పాల్గొన్నారు. లక్నో సూపర్ జెయింట్స్ యొక్క అధికారిక లీడ్ హెల్మెట్ పార్టనర్‌గా, ఎస్‌బిఐ లైఫ్ క్రికెట్ మైదానంలో హెల్మెట్ యొక్క రక్షిత పనితీరు మరియు వ్యక్తులు%డ%వారి ప్రియమైన వారి ఆర్థిక భవిష్యత్తును రక్షించడంలో భీమా యొక్క కీలక పాత్ర మధ్య సంబంధాన్ని నొక్కి చెప్పడం లక్ష్యంగా పెట్టుకుంది. హెల్మెట్, ఆటగాడిని ఫీల్డ్‌లో ఏవైనా ఎదురుదెబ్బల నుండి రక్షిస్తుంది, తద్వారా వారు ప్రమాదాల గురించి చింతించకుండా నమ్మకంగా ఆడవచ్చు మరియు తమ జట్టు లక్ష్యాన్ని సాధించగలరు. అదే విధంగా, జీవిత బీమా అనేది ఒక వ్యక్తి జీవితం లో ఉత్సాహపూరిత పాత్రను పోషిస్తుంది, ఇది వ్యక్తులు తమ కలలు ఆకాంక్షలను నమ్మకంగా కొనసాగించడానికి అనుమతిస్తుంది, అదే సమయంలో అనిశ్చిత సంఘటనల సందర్భంలో వారి ప్రియమైనవారి అవసరాలను ఏకకాలంలో కాపాడుతుంది.




ఈ కార్యక్రమం గురించి ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, కార్పొరేట్ కమ్యూనికేషన్ సీఎస్ఆర్ , చీఫ్ అఫ్ బ్రాండ్ శ్రీ రవీంద్ర శర్మ మాట్లాడుతూ, "క్రికెట్ ప్రేమికులకు రక్షణ భావనను పరిచయం చేస్తూ, ఎకానా క్రికెట్ స్టేడియంలో 'లార్జర్-దేన్-లైఫ్' హెల్మెట్ ఇన్‌స్టాలేషన్ లక్నోలో శక్తివంతమైన సంభాషణ స్టార్టర్‌గా పనిచేస్తుంది. ఇది 'లైఫ్ కీ ప్రొటెక్షన్ సే బడా కుచ్ నహీ' అనే సందేశాన్ని వెల్లడిస్తుంది, ఇది కుటుంబ బాధ్యతలను చూసుకుంటూ తమ కలలను నెరవేర్చుకోవడానికి వ్యక్తులకు తగిన అవకాశాలను కల్పించాలనే మా బ్రాండ్ ఉద్దేశ్యాన్ని ప్రతిధ్వనిస్తుంది.

## మండే ఎండల్లో కూల్ కూల్ ఆఫర్స్..

## ఏసీలపై ఏకంగా 44శాతం వరకూ తగ్గింపు..



ఒక చిన్న గదికి సరిపడే ఏసీ నుంచి విశాల ప్రాంతానికి అవసరమయ్యే భారీ ఏసీల వరకూ దొరుకుతాయి. ఎల్‌జీ, వోల్టాస్ వంటి ప్రముఖ బ్రాండ్లతో పాటు ప్రత్యేక ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. ఆధునిక గృహాల అవసరాలను తీర్చేలా వీటిని రూపొందించారు. కెపాసిటీ, ఎనర్జీ ఎఫిషియన్సీ, కూలింగ్ పవర్ పరంగా మీకు సరిపోయే టాప్ 8 స్ప్లిట్ ఏసీల గురించి తెలుసుకుందాం. ఎండలు పెరుగుతున్న వేళ అమెజాన్ చల్లటి కబురు చెప్పింది. వేసవి నేపథ్యంలో వివిధ కంపెనీ ఏసీలను అతి తక్కువ ధరకే అందజేస్తున్నట్టు ప్రకటించింది. ఇవి భారీ డిస్కౌంట్ లో అంటే దాదాపు 44 శాతం తగ్గింపు ధరలలో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. ఒక చిన్న గదికి సరిపడే ఏసీ నుంచి విశాల ప్రాంతానికి అవసరమయ్యే భారీ ఏసీల వరకూ దొరుకుతాయి. ఎల్‌జీ, వోల్టాస్ వంటి ప్రముఖ బ్రాండ్లతో పాటు ప్రత్యేక ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి.

## గ్యాస్ వినియోగదారులకు అలర్ట్..

## మార్చి 31 చివరి తేది.. వెంటనే ఈ పని చేయండి


సబ్సిడీ ఎల్‌పీజీ సిలిండర్ కనెక్షన్ కోసం కస్టమర్ల బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం చివరి తేదీ. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు మార్చి 31లోగా బయోమెట్రిక్‌ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించిన సంగతి తెలిసిందే. వచ్చే ఆదివారం నాటికి బయోమెట్రిక్‌ను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి. వంటగ్యాస్‌పై సబ్సిడీని కొనసాగించాలంటే బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరి అని గతేడాది చివర్లో వినిపించింది. సబ్సిడీ ఎల్‌పీజీ సిలిండర్ కనెక్షన్ కోసం కస్టమర్ల బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం చివరి తేదీ. ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు మార్చి 31లోగా బయోమెట్రిక్‌ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించిన సంగతి తెలిసిందే. వచ్చే ఆదివారం నాటికి బయోమెట్రిక్‌ను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి. వంటగ్యాస్‌పై సబ్సిడీని కొనసాగించాలంటే బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరి అని గతేడాది చివర్లో వినిపించింది. వేలిముద్రలు, కనుబొమ్మలు, ముఖ ఛాయాచిత్రాలు వంటి ఆధార్ కార్డు సమాచారాన్ని అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం డిసెంబర్ 31 చివరి తేదీగా నిర్ణయించారు. అయితే ఈ వార్త



తెలియగానే గ్యాస్ షాపుల వద్ద పెద్ద ఎత్తున క్యూలు కనిపించాయి. వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే తర్వాత నిర్ణీత గడువులోగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయకున్నా గ్యాస్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ చేయడం లేదని గ్యాస్ పంపిణీదారులు తెలిపారు. నివేదికల ప్రకారం.. చమురు కంపెనీల కస్టమర్లలో సగటున 50 నుండి 70 శాతం మంది తమ బయోమెట్రిక్‌లను అప్‌డేట్ చేశారు. మిగిలిన వినియోగదారులు తమ బయోమెట్రిక్‌లను మార్చి చివరి నాటికి అప్‌డేట్ చేసుకోవాలని ఆదేశించారు.

## మెరిసిన బీఎస్

## ఈ మిడ్, స్మాల్‌క్యాప్...



**న్యూఢిల్లీ :** బడా షేర్ల కంటే చోటా షేర్లు ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) మదుపరులకు ఎక్కువ లాభాలను తెచ్చిపెట్టాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ షేర్లు దాదాపు 62 శాతం వృద్ధిని ప్రదర్శించాయని తేలింది. ప్రధానంగా ఆయా కార్పొరేట్ సంస్థల త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బాగుండటంతోనే ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టుబడులకు ముందుకొచ్చారని ఈ ట్రెండ్‌ను నిపుణులు విశ్లేషిస్తున్నారు. స్మాల్‌క్యాప్ స్టాక్స్‌పై రిటైల్ ఇన్వెస్టర్లు ఆసక్తి కనబర్చి ఆకర్షణీయ స్థాయిలోనే లాభాలను అందుకోగలిగారని అంటున్నారు. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోనూ నికర పెట్టుబడుల రాక లార్జ్‌క్యాప్ కంటే మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లలోనే ఎక్కువగా ఉన్నట్టు గుర్తుచేస్తున్నారు. వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం (2024-25)లోనూ స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు జోరు ను ప్రదర్శిస్తాయని స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ ఎండీ సునీల్ న్యాతీ అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్రంలో మరోసారి ఈ ప్రభుత్వమే అధికారంలోకి వస్తే మార్కెట్లు మరింత దూకుడు మీదుండగలవన్నారు. కాగా, వడ్డీరేట్ల పెరుగుదల, అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితులు, లాభాల స్వీకరణ అంశాలు. మార్కెట్లను ఒడుదొడుకులకు లోను చేయవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విదేశీ మదుపరులు భారతీయ మార్కెట్లపై ఈ ఆర్థిక సంవత్సరం అమితాసక్తినే కనబర్చారు. దేశీయ క్యాపిటల్ మార్కెట్లలోకి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) తెచ్చిన పెట్టుబడులు దాదాపు రూ.3.4 లక్షల కోట్లుగా ఉన్నాయి మరి. ఈ 2023-24లో స్టాక్ మార్కెట్లలోకి సుమారు రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడుల్ని తీసుకొచ్చిన ఎఫ్‌పీఐలు.. రుణ మార్కెట్లలోకి మరో రూ.1.3 లక్షల కోట్ల పెట్టుబడుల్ని పట్టుకొచ్చారు.

# కడియం కావ్యకు కాంగ్రెస్ టికెట్

హైదరాబాద్ : రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలుండగా, ఇప్పటికే హస్తం పార్టీ 13 మంది అభ్యర్థులను ప్రకటించింది. మరో నలుగురు అభ్యర్థుల ఎంపికపై సోమవారం ఢిల్లీలో జరిగిన సిఇసి సమావేశంలో చర్చించారు. తుదిజాబితా కొలిక్కి వ చ్చే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అయి తే సుదీర్ఘ చర్చలు, సమాలోచనలు చేసిన సిఇసి ఒక్క వరంగల్లు లోక్‌సభ నియోజకవర్గానికి డాక్టర్ కడియం కావ్యను ఎంపిక చే స్తూ నిర్ణయం తీసుకున్నది. కడియం కావ్య అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసినట్లు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రకటించారు. అదే విధంగా మహారాష్ట్రలోని అ కోలా నియోజకవర్గానికి డాక్టర్ అభయ్ కా శీనాద్ పాటిల్‌ను ఖరారు చేశారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ఏఐసిసి ప్రధాన కార్యాలయంలో అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి సోనియా గాంధీ స హా సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేయాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది.



ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో మిగిలిన 4 లోక్ సభ సీట్లకు అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ హైకమాండ్ నుంచి ఇంకా స్పష్టత రాలేదని తెలుస్తోంది. సోమవారం ఉదయం ఒకసారి, సాయంత్రం మరోసారి సిఇసి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలోనే నాలుగు పెండింగ్ స్థానాల అభ్యర్థుల ఎంపికపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్టుగా సమాచారం. అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ అధిష్టానం ఒక్కోనేత నుంచి అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర నేతలు సూచించిన అభ్యర్థి గెలుపు ఓటములపై విశ్లేషణ అడిగి తెలుసుకున్నట్టుగా సమాచారం. పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థులను దాదాపు ఖరారు చేసినట్టుగా తెలిసింది. అయితే ఖమ్మం అభ్యర్థి ఖరారు ఇంకా పెండింగ్‌లో ఉంచినట్లుగా తెలుస్తోంది. ఒకవేళ ఈ 3 స్థానాలను ప్రస్తుతం ప్రకటించినా ఖమ్మం స్థానం అభ్యర్థిని మాత్రం ఈ నెల 9న మరోసారి జరిగే సిఇసి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది.

**14కు చేరిన అభ్యర్థుల జాబితా**

రాష్ట్రంలో ఇప్పటికే 13 స్థానాలకు, కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థులను ఖరారు చేసింది. వరంగల్లుకు డాక్టర్ కడియం కావ్యను ఎంపిక చేయడంతో ఈ సంఖ్య 14కు చేరింది. మరో మూడు లోక్‌సభ సెగ్మెంట్‌లకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. వీరిలో ఆదిలాబాద్ నుంచి ఆత్రం సుగుణ, నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మెదక్ నుంచి నీలం మధు, భువనగిరి నుంచి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని బరిలోకి దించింది. అలాగే నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా మల్లు రవి, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, సికింద్రాబాద్ అభ్యర్థిగా దానం నాగేందర్, మల్కాజిగిరి అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి, చేవెళ్ల అభ్యర్థిగా గడ్డం రంజిత్‌రెడ్డిలను ఏఐసిసి ఎంపిక చేసింది. ఇక తొలి జాబితాలో మహబూబ్ నగర్ నుంచి ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్ రెడ్డి, జహీరాబాద్ నుంచి మాజీ ఎంపి సురేష్ షెట్కార్, నల్గొండ నుంచి కుందూరు రఘువీర్ రెడ్డి, మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌లను ఎంపిక చేసిన విషయం తెలిసిందే.

# సాగునీటి రంగం సర్వనాశనం

హైదరాబాద్ : కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబం తప్ప మిగతా నేతలందరూ కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, తమ పాలన చూసి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీ డియాతో మాట్లాడుతూ నల్గొండ లోక్‌సభ ఎన్నిక ల్లో బిఆర్‌ఎస్, బిజెపిలకు డిపాజిట్ కూడా రాదన్నారు. 14 ఎంపి సీట్లు తప్పకుండా గెలుస్తామని ఆ యన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ తర్వాత అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లను వదిలే ప్రసక్తి లేదని, వంద శాతం తన ఫో న్ కూడా ట్యాప్ చేశారని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ట్యాపింగ్ వెనక ఎంత పెద్ద నాయకులు ఉన్నా శిక్ష పడుతుందన్నారు. కూతురు కవిత ఒక కేసులో ఇరుక్కుపోయిందని, గొర్రెల స్కాంలో కొం దరు ఇరుక్కుపోయారని, ఇక ఫోన్ ట్యాపింగ్‌లో ఎవరెవరు ఇరుకుతారోనని బిఆర్‌ఎస్ వాళ్లకు భ యంగా ఉందన్నారు. రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారని, తెలంగాణలో తాగునీటి స మస్య, కరెంట్ సమస్య లేదన్నారు. కెసిఆర్ మాదిరిగా ఫాంహౌజ్‌లో పండుకునే అలవాటు తమకు లేదన్నారు.




ప్రతి రోజు సచివాలయానికి వస్తున్నామని, ప్రతి సమస్యపై వారం, పదిరోజులకొకసారి సమీక్ష చేస్తున్నామన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు దబాయింపు చేశారని, బిఆర్‌ఎస్‌కు మళ్లీ అధికారం కల్ల అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యా ఖ్యానించారు. కెసిఆర్ ఆదివారం మీడియాతో మా ట్లాడిన ప్రతి మాట అబద్దమే అని, ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మాజీ సిఎం అబద్ధాలు చెప్పడాన్ని ప్రజలు గమనించాలని మంత్రి ఉత్తమ్ కోరారు. ఆదివారం కెసిఆర్ స్పీచ్ విన్నాక ఇంత సిగ్గు లేకుండా ఎలా మాట్లాడుతున్నారని అనిపించిందన్నారు. ఓడిపోవడమే కాదు, పార్టీ మిగలదన్న భయం కెసిఆర్‌లో మొదలైందన్నారు. పొంకనాలకు పోయి జాతీయ పార్టీ అన్నారని, ఇంత తొందరగా ఏ పార్టీ కుప్ప కూలిపోలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్‌ఎస్ మిగలదన్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు ఔట్ డేటెడ్ టెక్నాలజీ అని భద్రాద్రి పవర్ ప్రాజెక్టు వల్ల ప్రజలకే భారమన్నారు.

**ఒక్కో ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం**

రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా పవర్ పోవడం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు ఖర్చు గురించి ఆలోచించడం లేదని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్టీపిసికి సహకారం అందించలేదని ఆయన ఆరోపించారు. ఎన్టీపిసికి సహకరించి ఉంటే 4,000ల మెగావాట్ల విద్యుత్ ఉచితంగా వచ్చేదన్నారు. కరెంట్ విషయంలో గులాబీ పార్టీ ఏదో గొప్పలు సాధించామని చెప్పడం అబద్ధమని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఒక్కో ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి వివరించారు.

**కెసిఆర్‌కు ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత ఉందా?**

కెసిఆర్‌కు ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత ఉందా? అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ నీటి పారుదల రంగాన్ని సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కమీషన్ల కోసం ప్లాన్, డిజైన్లు లేకుండా ప్రాజెక్టులు నిర్మించారన్నారు. కాళేశ్వరం గురించి కెసిఆర్ మాట్లాడేందుకు సిగ్గుపడాలన్నారు. బిఆర్‌ఎస్ కట్టిన ప్రాజెక్టు ఆ పార్టీ హయాంలోనే కూలిపోయిందన్నారు. ఒక్క పిల్లరే కదా కుంగిందని కెసిఆర్ అంటున్నారని, అమెరికాలో బ్యారేజీ కుంగలేదా అని కెసిఆర్ ఎదురు ప్రశ్నిస్తున్నారని, కాళేశ్వరం కోసం విద్యుత్ ఖర్చే ఏడాదికి రూ. 10,000ల కోట్లు అవుతుందని, ప్రాజెక్టును కెఆర్ఎంబికి అప్పగించేందుకు కెసిఆర్ ఒప్పుకున్నారని మంత్రి- ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**మిషన్ భగీరథ ఫెయిల్**

వర్షాలు తక్కువ పడడంతో ప్రాజెక్టుల్లో నీళ్లు తక్కువ ఉన్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ కోసం గత ప్రభుత్వం రూ. 45,000ల కోట్ల అప్పులు తెచ్చారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. మిషన్ భగీరథ మొత్తం ఫెయిల్ అయిందని ఆయన విమర్శించారు. అది కమీషన్ల భగీరథగా మారిందని ఆయన ధ్వజమెత్తారు. కెసిఆర్, జగన్ దోస్తీ వల్ల ఎపి అక్రమంగా రోజుకు 10 టిఎంసీలు తరలించిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆక్షేపించారు. ఆంధ్రప్రదేశ్ రోజూ నీళ్లు తరలిస్తున్నా కెసిఆర్ మాట్లాడలేదని ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆనాడు నోరు మెదపని ఆయన, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. కెసిఆర్, జగన్ కలిసి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలపై కుట్ర చేశారని ఆయన మండిపడ్డారు. ఈ క్రమంలోనే బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు పంట బీమా ఇవ్వలేదన్నారు. దేశంలోనే పంట బీమా లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన చెప్పారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చాక పంట బీమాను రద్దు చేశారని, గులాబీ పార్టీ హయాంలో పంట నష్టం జరిగితే పంట బీమా ఇవ్వలేదని ఉత్తమ్‌కుమార్ రెడ్డి దుయ్యబట్టారు.

# లోక్‌సభకు నామినేషన్ వేసిన చత్తీస్‌ఘడ్ మాజీ సీఎం



రాయ్‌పూర్: చత్తీస్‌ఘడ్ మాజీ సీఎం భూపేశ్ భగల్.. రాజ్‌నందగావ్ లోక్‌సభ స్థానానికి ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గ ఓటర్లు తనను గెలిపిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ స్థానం బీజేపీ అభ్యర్థి సంతోష్ పాండే ఆధీనంలో ఉన్నది. 2019లో కాంగ్రెస్ అభ్యర్థి బోలారామ్ సాహూపై సంతోష్ లక్ష ఓట్ల మెజారిటీతో గెలిచారు. చత్తీస్‌ఘడ్‌లో ఉన్న 11 లోక్‌సభ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే 7వ తేదీల్లో ఆ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నాయి. రాజ్‌నందగావ్ కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఎంపిక చేసిన కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్‌నందగావ్ సెమీ అర్బన్ నియోజకవర్గం. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర బోర్డర్లతో ఆ నియోజకవర్గానికి లింకు ఉంటుంది.

# పసుపు బోర్డు ఎక్కడ ? .. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



నిజామాబాద్: పదే పదే పసుపు బోర్డుపై మాట్లాడుతున్న ఎంపీ అరవింద్ పసుపు బోర్డు అసలు హైదరాబాద్ లోనా, నిజామాబాద్ లో ఏర్పాటు చేస్తావా పసుపు బోర్డు ఎక్కడ అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రశ్నించారు. నరేంద్ర మోడీ పసుపు బోర్డుకు జీవో ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో విది విధానాలు తెలియజేయలేదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ%ౌా% ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పోరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే భారీ మెజారిటీతో గెలుస్తామనే నమ్మకం కలిగిందని కాంగ్రెస్ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేని బిజెపి ప్రభుత్వమని తెలిపారు. సంవ త్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. తమ పార్టీ జాతీయ పార్టీ, ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా బిఆర్ఎస్ వైఫల్యం చెందటంతోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. బిజెపి పార్టీ నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడం దారుణమన్నారు. విదేశాల్లో మూలుగుతున్న నల్ల ధనం తెచ్చి ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతాలో రూ15 లక్షల రూపాయిలు వేస్తామని చెప్పిన నాయకులు ఇప్పటి వరకు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు.

**ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీలను త్వరలో తెరిపిస్తాం**

జాతీయ స్థాయిలో మార్పు రావాలని రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం దేశాన్ని ప్రైవేట్ పరం చేసిందని, రైల్వేలు, రోడ్లు ప్రైవేటీకరణ చేసిందని ఆయన విరుచుకుపడ్డారు. 2001లో చంద్రబాబు షుగర్ ఫ్యాక్టరీలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మితే, 2015 కవిత ఉన్న చక్కెర ఫ్యాక్టరీలు మూసి వేయించిందని ధ్వజమెత్తారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా త్వరలోనే ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి తెలిపారు. అధికారంలోకి రాగానే పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో బోధన్, మెట్ పల్లీ షుగర్ ఫ్యాక్టరీలు సందర్శించడం జరిగిందన్నారు. 2025 చివరి నాటికి మూత పడిన చక్కెర ఫ్యాక్టరీలు తెరిపించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్ఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. 2015 సంవత్సరంలో ఎంపీ హోదాలో ఉన్న కవిత రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడిందని ఆరోపించారు. 2019లో రైతులకు పసుపు బోర్డు తీసుకువస్తానని నమ్మించి బాండ్ పేపర్ ఇచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ఎంపీ అరవింద్ గెలిచాడన్నారు. నిజామాబాద్ కూడా స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందే విధంగా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని, విద్య వైద్య ఉపాధి పరంగా మెరుగైన వసతులు కల్పించేలా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశం లో రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటె డ్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు వేణు రాజ్, రత్నాకర్, అంతిరెడ్డీ రాజారెడ్డి, అవెజ్ పాల్గొన్నారు.


# లిక్కర్ స్కాంపై బీజేపీ కార్యాలయంలో కట్టుకథ అల్లారు : ఆప్ ప్రతినిధి ప్రియాంక కక్కర్

న్యూఢిల్లీ : ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఆ పార్టీ జాతీయ ప్రతినిధి ప్రియాంక కక్కర్ స్పందించారు. సంజయ్ సింగ్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో స్వేచ్ఛగా పాల్గొనవచ్చని సర్వోన్నత న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ పేర్కొనడాన్ని ప్రియాంక స్వాగతించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇది కీలక పరిణామంగా చెబుతున్నారు. ఈరోజు దేవుడు తమవైపు ఉన్నాడని, భజరంగ్ బళి తమవైపు ఉన్నారని, సత్యం గెలిచిందని ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. తాము మొదటి నుంచి ఇదే చెబుతున్నామని, ఈ కేసు మొత్తం బూటకమని, బీజేపీ కార్యాలయంలో ఈ కేసుపై కట్టుకథ అల్లారని ఆమె అన్నారు. మరో 500 సార్లు దాడులు చేసినా ఒక్క పైసా కూడా స్వాధీనం చేసుకోలేరని స్పష్టం చేశారు. విచారణలో డబ్బు పట్టుబడనప్పుడు ఆయనను ఎందుకు కస్టడీలో ఉంచాలని సుప్రీంకోర్టు కూడా ప్రశ్నించిందని ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు.




# లోక్‌సభ ఎన్నికలు.. 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్


న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ మరో 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఏపీ నుంచి ఐదు స్థానాలు, బిహార్‌లో మూడు, ఒడిశాలో ఎనిమిది స్థానాలు, పశ్చిమ బెంగాల్‌లో ఒక స్థానానికి అభ్యర్థులను ఎంపిక చేసింది. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగనున్నారు. కాకినాడ నుంచి ఎంఎం పల్లంరాజు, రాజమండ్రి నుంచి గిడుగు రుద్రరాజు, బాపట్ల (ఎస్సీ) జేడీ సలీం, కర్నూల్ రాంపుల్లయ్య యాదవ్ పోటీ చేయనున్నారు. బిహార్‌లోని కిషన్‌గంజ్ నుంచి మహ్మద్ జావేద్, కతిహార్ నుంచి తాఖీద్ అన్వర్, భాగల్పూర్ అజీత్ శర్మకు టికెట్ల కేటాయించింది. ఒడిశాలోని భార్గర్ నుంచి సంజయ్ బోయి, సుందర్‌గఢ్ జనార్దన్ దేహూరి, బోలంగిర్ మనోజ్ మిశ్రా, కలహండి ద్రౌపది మాఝీ, నబరంగ్‌పూర్ భుజ్‌బల్ మాఝీ, కంధమల్ అమీర్ చాంద్ నాయక్, బెర్హంపూర్ రష్మీ రంజన్ పట్నాయక్‌కు కేటాయించగా.. బెంగాల్‌లోని డార్జిలింగ్ సీటును మానుషి తమంగ్‌ను కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రధాన



కార్యదర్శి కేకే వేణుగోపాల్ జాబితాను విడుదల చేశారు. ఇక నిన్న తెలంగాణలోని వరంగల్, మహారాష్ట్రలోని అకోలా నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.

# త్వరలో మేం నలుగురం జైలుకు: ఆతిశీ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేసిన ఈడీ ఎన్నికల సమయంలో మరికొందరిని అరెస్ట్ చేయడం దేశ రాజకీయాల్లో వాడి, వేడి చర్చగా మారింది. ఈడీ విచారణలో కీలక విషయాలను కేజ్రీవాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. నిందితుడైన విజయ్ నాయర్ తన మంత్రివర్గం లోని ఆతిశీ, సౌరభ్‌కు రిపోర్టు చేసేవాడని ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పేర్కొన్నట్టు ఏఎస్‌జీ ఎస్‌వీ రాజు కోర్టుకు వెల్లడించారు. తమ పేర్లు బయటకు వచ్చిన నేపథ్యంలో ఆప్ నేత, మంత్రి ఆతిశీ తాజాగా మీడియా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. "నిన్న కోర్టులో ఈడీ నాపేరు, సౌరభ్ పేరు ప్రస్తావించింది. ఈ స్టేట్ మెంట్ సీబీఐ, ఈడీ వద్ద ఎప్పటి నుంచో ఉంది. కానీ దానిని ఇప్పుడు బయటపెట్టడానికి కారణం... కేజీవాల్, మనీశ్ సిసోడియా, సంజయ్‌సింగ్, సత్యేంద్ర జైన్ అరెస్ట్ తర్వాత కూడా ఆప్ ఐక్యంగా ఉందని బీజేపీ భావించడమే . దాంతో వారి తర్వాత వరుసలో ఉన్న నేతలను జైలులో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తరువాత ఆప్ ప్రభుత్వం పడిపోతుందని బీజేపీ ఊహించింది. కానీ రాంలీలా మైదాన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీలు ఒక్కటవడాన్ని చూసి వారు భయపడ్డారు. త్వరలోనే మాకు సమన్లు జారీ చేస్తారు. ఆపై జైల్లో పెడతారు. అయినా మేము బీజేపీకి భయపడడం లేదు. మా చివరి శ్వాస వరకు కేజ్రీవాల్ తోనే పోరాడతాం. అందరినీ జైలులో పెట్టండి. అక్కడి నుంచే మా ఉద్యమాన్ని కొనసాగిస్తాం" అని ఆతిశీ స్పష్టం చేశారు.




Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com